## క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ...





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## బ్రహ్మ కుమారీస్ మార్గాన్ని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తోంది: సీఎం





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 240 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- సోమవారం 26 ఆగస్టు 2024




- ధర్మ రక్షణ లాంటిదే చెరువుల పరిరక్షణ
- జనహితం, భవిష్యత్ తరాల మేలు కోసం ఆక్రమణలపై యుద్ధం తప్పదు
- హైడ్రా విషయంలో ఒత్తిళ్ళను పట్టించుకోం.. ఎంతటివారినైనా వదలం
- ప్రభుత్వ అస్పత్రుల్లో భోజనానికీ హరే కృష్ణ సంస్థ సహకారం తీసుకుంటాం
- హరేకృష్ణ హెరిటేజ్ టవర్ శంకుస్థాపన మహెూత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

# భగవద్గీత స్ఫూర్తి.. శ్రీకృష్ణుడే మార్గదర్శి

**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితోనే చెరువుల ఆక్రమణలపై తమ ప్రభుత్వం యుద్ధం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గచ్చిబౌలిలో హరే కృష్ణ హెరిటేజ్ టవర్ శంఖుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కూల్చివేతలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అక్రమ నిర్మాణాలను వదిలేస్తే తాను ప్రజాప్రతినిధిగా విఫలమైనట్లేనని రేవంత్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లేక్ సిటీ. HYDను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని గుర్తు చేశారు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా చెరువుల ఆక్రమణదారుల భరతం పడతామని స్పష్టం చేశారు. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంత ఒత్తిడి వచ్చినా.. మిత్రులకు ఫాంహౌస్‌లు ఉన్నా చెరువుల్లో అక్రమ నిర్మాణాలను వదిలే ప్రశ్నే లేదన్నారు రాయకీయం కోసమో, నాయకులపై కక్షతోనో చేయడం లేదని అక్రమ కట్టడాల కూల్చివేతలకు అందరూ సహకరించాలని కోరారు. రేవంత్ మాటలు ప్రకారం చూస్తూంటే త్వరలో .. కొంత మంది కాంగ్రెస్ నేతల ఆక్రమణలు కూడా కూల్చివేసే అవకాశం ఉందన్న వాదన వినిపిస్తోంది.

# అక్రమ నిర్మాణాలు కూల్చండి..

## సామాన్యులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోం: ఈటల



**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలో అక్రమంగా కట్టుకున్న పెద్దల కట్టడాలు కూల్చడం సంతోషమే కానీ, సామాన్యులను ఇబ్బంది పెడితే మాత్రం చూస్తూ ఊరుకోం అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు."1956లో రాష్ట్రం ఏర్పడితే 40 ఏళ్లు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంది. చెరువుల చుట్టూ ఉన్న పట్టా భూముల్లో పెదలు కట్టుకున్న ఇళ్లు కూలుస్తామని సాహెబ్ నగర్, సరూర్ నగర్, ఫాక్స్ నగర్‌లో ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నారు. సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం కరెక్టేనా అని సీఎం రేవంత్‌రెడ్డిని అడుగుతున్నా.కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు కూడా అయ్యప్ప సొసైటీలో భవనాలను కూల్చే ప్రయత్నం చేసి మళ్లీ తోక ముడిచారు. ఆ తరువాత ఏం జరిగిందో చూశాం. ప్రజా సమస్యలను పరిష్కరించే నమ్మకం లేక, వాటిపై చర్చించే వెసులుబాటు లేక ప్రజల్ని డైవర్ట్ చేయడానికి హైడ్రాను ముందు పెట్టారు. తప్పకుండా ప్రజలు దీనిపై ఆలోచన చేస్తున్నారు. దమ్ముంటే ప్రభుత్వమే పూడ్చిన చెరువుల మీద చర్యలు తీసుకోండి. బతుకమ్మ కుంటను పూడ్చింది ప్రభుత్వం కాదా? ప్రభుత్వం పూడ్చి వేసిన చెరువులు ఎన్ని?లెక్క తేల్చాలి. సామాన్యుడిని నష్టపోనివ్వం" అని ఈటల తెలిపారు.

# 20 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ పర్యటనకు సిద్ధమయ్యారు. సోమవారం సాయంత్రం దాదాపు 20 మంది పార్టీ ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్లనున్నారు.మంగళవారం ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ ఉండటంతో ఢిల్లీ పర్యటనకు సిద్ధమైనట్లు సమాచారం. కాగా, సీబీఐ, ఈడీ కేసుల్లో తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ.. కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. జులై 1న బెయిల్ ఇచ్చేందుకు ఆ కోర్టు నిరాకరించింది. దాన్ని సవాలు చేస్తూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఆగస్టు 27వ తేదీకి వాయిదా వేసింది.దీంతో మంగళవారం బెయిల్ వస్తుందో లేదో అని బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఇటీవల కవిత స్వల్ప అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఆమెకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం వైద్యులు సూచించినట్టు ఇంటి నుంచే మెడిసిన్ అందిస్తున్నారు జైలు అధికారులు. అప్పుడప్పుడు జైలులో వైద్యులతో చికిత్స సైతం అందిస్తున్నారు. కాగా, మార్చి 15న ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో భాగంగా కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. గత ఐదు నెలలుగా ఆమె తీహార్ జైల్లోనే ఉన్నారు.



## తెలంగాణలో తెదేపా బలోపేతానికి కృషి చేస్తా: చంద్రబాబు

**హైదరాబాద్:ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో తెదేపా అధినేత చంద్రబాబు సమావేశమయ్యారు. తెలంగాణలో పార్టీ బలోపేతం, స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు.పార్టీ సభ్యత్వ నమోదుపై దృష్టి సారించాలని నాయకులను ఆదేశించారు. పనితీరు బాగున్న వారికే పార్టీలో ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు ఉన్న అన్ని కమిటీలను అధినేత రద్దు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..తెలంగాణలో తెదేపా బలోపేతానికి కృషి చేయనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఆన్‌లైన్‌లో పార్టీ సభ్యత్వం తీసుకొనే ఏర్పాటు చేస్తామన్నారు. యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు చెప్పారు. 15రోజులకు ఒకసారి రాష్ట్రానికి వచ్చేందుకు ప్రయత్నిస్తానని, అందరినీ కలిసి అభిప్రాయాలు తీసుకుంటానని తెలిపారు.

## 18 ప్రాంతాలు.. 44 ఎకరాల స్వాధీనం..

# కబ్జాదారుల గుండెల్లో రైళ్లు



## హడలెత్తిస్తున్న హైడ్రా..!

**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు భూములను ఆక్రమించిన వారికి ముచ్చెమటలు పోయిస్తోంది హైడ్రా. నగరంలోని 18 ప్రాంతాల్లో దాదాపు 44 ఎకరాల భూమిని ఇప్పటికే స్వాధీనం చేసుకున్నట్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రభుత్వానికి నివేదిక అందించారు.ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున ఎన్ కన్వెన్షన్, ప్రొ కబడ్డీ యజమాని అనుపమకు చెందిన భవనం, కావేరీ సీడ్స్ యజమాని భాస్కరరావు, మంథని బీజేపీ నేత సునీల్ రెడ్డి, బహదూర్ పురా ఎంఐఎం ఎమ్మెల్యే మహ్మద్ ముబీన్, ఎంఐఎం ఎమ్మెల్సీ మహమ్మద్ మీర్జా, దానం నాగేందర్ ప్రధాన అనుచరుని భవనం నందగిరిహిల్స్ లో, చింతల్ బీఆర్ఎస్ లీడర్ రత్నాకరం సాయిరాజు, కాంగ్రెస్ నేత పల్లం రాజు బంధువుల భవనాలను ఇప్పటి వరకు హైడ్రా కూల్చివేసింది. మరిన్ని కూల్చివేతలు జరుగుతాయని, ఆక్రమార్కులు ఎవ్వరైనా వదిలి పెట్టేది లేదు అని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.


# షేక్ హసీనాపై 53 కేసులు..



**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై కేసులు నమోదవుతూనే ఉన్నాయి. ఆమెతో పాటు మాజీ మంత్రులు, అనుచరులపై తాజాగా మరో నాలుగు హత్య కేసులు నమోదయ్యాయి.2010లో బంగ్లాదేశ్ రైఫిల్స్ ఉన్నతాధికారి మరణానికి సంబంధించి కేసు నమోదైంది. దీంతో ఇప్పటివరకు హసీనాపై నమోదైన కేసుల సంఖ్య 53కు చేరింది. బంగ్లాదేశ్లో రైఫిల్స్లో 2010లో డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్గా అబ్దుల్ రహీం ఉన్న సమయంలో అక్కడి ఫీలా?నాలో మారణహెూమం సంభవించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న రహీం..అదే ఏడాది జులై 29న జైల్లో మరణించాడు. దీనిపై రహీం కుమారుడు అబ్దుల్ అజీజ్ తాజాగా దాఖలు చేసిన పిటిషన్పై మాజీ ప్రధాని హసీనాపై అభియోగాలు మోపారు. జులై 18న చెలరేగిన హింసాత్మక ఘటనల్లో మిలటరీ ఇన్స్టిట్యూట్కు చెందిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన ఘటనలో హసీనాతోపాటు మరో 48 మందిపై హత్యకేసు నమోదైంది. ట్రేడింగ్ కార్పొరేషన్కు చెందిన వ్యక్తితోపాటు ఆటోరిక్షా డ్రైవర్ మరణం కేసుల్లో హసీనాతోపాటు పలువురిపై హత్యకేసు నమోదైంది. మొత్తంగా హసీనా ప్రస్తుతం 53 కేసులు ఎదుర్కొంటున్నారు.

## నీటికుంటలలో నిర్మించిన జీహెచ్ఎంసీని కూల్చేస్తారా..?

### హైడ్రా కూల్చివేతలపై సర్కారుపై మండిపడ్డ అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్:ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలంటూ హైడ్రా కూల్చివేస్తున్నది. సినీ నటుడు నాగార్జునకు చెందిన మాదాపూర్‌లోని ఎన్ కన్వెన్షన్‌తో పాటు ప్రొ కబడ్డీ లీగ్ ఓనర్ అనుపమ, కావేరి సీడ్స్ యజమాని భాస్కర్‌రావులతో పాటు పలువురి భవనాలను సైతం కూల్చివేసింది. ఇందులో పలువురు ఎంఐఎం నేతల భవనాలు సైతం ఉన్నాయి. ఈ అంశంపై ఎంఐఎం అధినేత, ఎంపీ అక్బరుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్ నగరంలోని హుస్సేన్ సాగర్ వద్ద నిర్మించి ప్రభుత్వ కార్యాలయాలను సైతం కూల్చివేస్తారా? అంటూ రేవంత్ రెడ్డి సర్కారును ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన భవనాలను భవనాలను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు..

వివరాలు 2లో

## నూటికి నూరుశాతం కుల జనగణన చేస్తాం..



# నీటికుంటలో నిర్మించిన జీహెచ్ఎంసీని కూల్చేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఆ పరిధిలో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలను కూలుస్తారా? అంటూ నిలదశారు. నెక్లెస్ రోడ్ సైతం ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని, జీహెచ్ఎంసీ సైతం నీటికుంటలో నిర్మించిందేనని.. నాలాపై కట్టిన కార్యాలయాన్ని సైతం కూల్చివేస్తారా? అంటూ తీవ్రంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సీసీఎంబి ఆఫీస్ హిమాయత్ సాగర్ వద్దనే ఉందని.. అలాగే, నగర పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు సైతం ఎల్‌టీఎఫ్ పరిధిలోనే ఉన్నాయన్నారు. గోల్కొండలో ఉన్న చెరువులో గోల్ఫ్ కోర్టు ఉందని.. ఆ గోల్ఫ్ కోర్టులో ఐపీఎస్, ఐఏఎస్ అధికారులు సైతం గోల్ఫ్ ఆడుకుంటారని.. అక్కడికి వెళ్లి చూడాలని.. లేకపోతే ఫొటోలు కావాలంటే తానే ఇస్తానన్నారు. ఎల్‌టీఎఫ్ సమస్యపై నగర మేయర్‌ను కలిశామని.. ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందో చూస్తానన్నారు. వక్ఫ్‌బోర్డుకు వ్యతిరేకంగా బీజేపీ ప్రభుత్వం బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెడుతుందోని.. ముస్లింలను లేకుండా చేయాలని మోదీ ప్రభుత్వం చూస్తుందంటూ ఆయన మండిపడ్డారు. మజీద్‌లు, దర్గాల లాగే వక్ఫ్ ఆస్తులు ప్రభుత్వ ఆస్తులు కావన్న ఆయన.. ఎప్పటి నుంచో ఉన్న వక్ఫ్ ఆస్తులకు డీడ్ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. మక్కా మసీద్‌కు డీడ్ కావాలంటే ఎక్కడ తేవాలంటూ కేంద్రాన్ని నిలదీశారు.

# క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ...

- వచ్చే ఏడాది నుంచే స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం
- 2028 ఒలింపిక్స్ లో అత్యధిక మెడల్స్ తెలంగాణ నుంచి సాధించేలా కార్యాచరణ
- 2036 ఒలింపిక్స్ బిడ్ ఇండియాకు దక్కితే హైదరాబాద్ ప్రధాన వేదికగా ఉండేలా ప్రయత్నం
- హైదరాబాద్ మారథాన్ 2024 ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



**హైదరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడలు, క్రీడల నిర్వహణకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణ అవకాశం ఇండియాకు దక్కితే గనుక హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా ఉంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కూడా అభ్యర్థించినట్లు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్‌ఎండీసీ హైదరాబాద్ మారథాన్ ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మారథాన్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హైదరాబాద్ మారథాన్ నిర్వాహకులను, స్పాన్సర్లను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాబోయే ఖేల్ ఇండియా యువ క్రీడల నిర్వహణకు తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రిని కలిసి కోరిన విషయాన్ని వివరించారు. దేశంలో ఏ క్రీడలు జరిగినా తెలంగాణలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించాల్సిన సందర్భాల్లో గత ప్రభుత్వాల ఫోకస్ తప్పడం వల్లే ఈ దేశానికే క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన –హైదరాబాద్ నగరం ఆ ప్రాధాన్యత నుంచి పక్కకు జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్రీడలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. 2028 ఒలంపిక్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక మెడల్స్ సాధించాలన్న లక్ష్యంతో కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే ఏడాది నుంచే ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి దక్షిణ కొరియా స్పోర్ట్స్ వర్సిటీ సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోని స్టేడియాలను ఒలింపిక్స్ స్థాయికి అప్ గ్రేడ్ చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.




# నూటికి నూరుశాతం కుల జనగణన చేస్తాం..

- బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** తరతరాలుగా సమాజ హితం కోసం శ్రమ చేస్తున్న సమాజానికి న్యాయం చేయడం కోసం తెలంగాణ రాష్ట్రంలో బి.సి కుల జనగణన జరిపి తద్వారా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చేస్తామని అన్నారు. హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ ఆడిటోరియం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఒబిసి న్యాయవాదుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం రావాల్సిన వాటా కోసం పోరాటం తప్పు కాదని, నిరంతరం అన్యాయంపై వాదించే ఒబిసి న్యాయవాదులు బి.సి లకు అన్యాయం జరుగుతుంటే ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని అన్నారు. ఎన్నో పోరాటాలు, కమీషన్ల రిపోర్టుల ఫలితంగా బలహీన వర్గాలకు మేలు చేసే చట్టాలు వచ్చాయని, బి.సి లకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించబడినా క్రిమీలేయర్ విధానం, 50 శాతం సీలింగ్ పేరుతో అడ్డుకోవడం బాధాకరమని అన్నారు. విజ్ఞానం కలిగిన న్యాయవాదులు బి.సి సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తే సమస్యల పరిష్కారం కోసం నేను ముందుంటానని అన్నారు. బి.సి హక్కుల కోసం పోరాటం చేసే న్యాయవాదుల సంఘానికి మొదట్లో కష్టాలు ఉంటాయని, కష్టాలను భరించి బి.సి సమస్యల పరిష్కారంలో ముందు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి కమీషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం 1951 నుండి దేశంలోని ఎస్సి, ఎస్టీ ల జనగణన చేస్తూ ఆ వర్గాలకు కొంత మేలు చేస్తున్నప్పటికీ బి.సి లను మాత్రం అన్ని రంగాల్లో అణచివేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ ప్రకారం ఒకే ఓటు ఒకే విలువ ఉన్నపుడు బి.సి కుల జనగణన ఎందుకు చేయడం లేదని అన్నారు. కాకా కలేల్కర్ కమీషన్, బి.పి మండల్ కమీషన్ లు జనగణన చేయాలని సూచించినా పాలకులు ఉద్దేశపూర్వకంగా కుల జనగణన జరపకుండా బి.సి ల వాటా ఆధిపత్య వర్గాల వారు అనుభవిస్తున్నారని అన్నారు. రాజ్యాధికారం కొంతమందికి గుత్తాధిపత్యంగా ఉంటే అది ప్రజాస్వామ్యం ఎలా అవుతుందని, సకల సామాజిక రంగాల్లో బి.సి వాటా కోసం సమరం చేయాలని, న్యాయపరమైన చిక్కులు పరిష్కరించడంలో బి.సి న్యాయవాదులు మరింత కష్టపడాలని అన్నారు. బి.సి ల స్థితిగతులను మార్చే కుల జనగణన సాధన కోసం స్వాతంత్ర పోరాటం లాగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కర్ణాటకకు చెందిన సీనియర్ న్యాయవాది ఎస్ బాలన్ మాట్లాడుతూ రాజ్యాంగ రచనా




సమయంలోనే న్యాయ వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం వాటా ఉండాలని మాట్లాడాడని, నేటికీ ఆ జుడీషియరీ లో బలహీన వర్గాలకు వాటా లేకపోవడం బాధాకరమని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో 27 శాతం వాటా కల్పించినప్పటికి ప్రతిబగలవారు లేరని భర్తీలో అన్యాయం చేస్తున్నారని, జుడీషియరీ, చట్టసభల్లో వాటా ఇవ్వడం లేదని అన్నారు. ఆధిపత్య వర్గాలతో పోల్చితే అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వారే ప్రజలకు ఎక్కువ న్యాయం చేయగలుగుతారని అందుకు భిన్నంగా ఉన్నత న్యాయ వ్యవస్థలో కొలీజియం విధానం ద్వారా ఆధిపత్య కులాలతో నింపుతున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం ముందునుండి నేటి వరకు ఉన్నత విద్యా సంస్థల్లో ఇంగ్లీషు తెలిసిన సంపన్నులు చదువుకొని ఉన్నత న్యాయ వ్యవస్థలో న్యాయమూర్తులుగా నియమించబడుతున్నారని, ప్రమోషన్లలో ఆధిపత్య వర్గాలకు పైనున్న వారు మద్దతు చేస్తూ దళిత బహుజనులను అణచివేస్తున్నారని అన్నారు. బి.సి సమస్యలపై బి.సి న్యాయవాదులు ఐక్యంగా సమరం చేయడం ద్వారానే సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూనేకు చెందిన న్యాయవాది వాసంతి నల్వాడ మహిళా బిల్లులో బి.సి వాటా పై మాట్లాడారు. రెండు వేల సంవత్సరాల ముందు నుండి మనుధర్మ శాస్త్రం ద్వారా మహిళలకు విద్య లేకుండా చేసి నోరు లేని పశువులలాగా చేసి అణచి వేశారని, నేడు మహిళా రాజకీయాల్లో అవకాశాలు లేకుండా చేస్తుందని అన్నారు. మహిళల సామాన్య హక్కుల కోసం పోరాడుతూనే మహిళా న్యాయవాదులు రాజ్యాధికారంలో వాటా కోసం పోరాటం చేయాలని అన్నారు. ఇంటా, బయటా, న్యాయ వ్యవస్థలో మహిళలకు అవకాశాలు కల్పించిన నాడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సింహాద్రి మాట్లాడుతూ బి.సి లను అణచివేస్తున్న పాలకుల కుటిల రాజకీయాలను అర్థం చేసుకొని ఉద్యమించాలని, స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి బి.సి లకు జరుగుతున్న అన్యాయాలపై బి.సి న్యాయవాదులు పోరాటం చేయాలని అన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పోరాటం చేసిన అంబేద్కర్, పెరియార్, రామ్ మనోహర్ లోహియా ల ఉద్యమాలను పరిశీలించి నేటికీ ఉపయోగపడే ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. బి.సి లు ఇంతవరకు రాజకీయ పార్టీలకు పావులుగా వాడు కోబడ్డారని, ఇక ముందు అలా జరగకుండా చూడాలని, ఆ దిశగా జరిగే ప్రక్రియలో బి.సి సమాజం నుండి ఎదిగిన వారు ప్రధానంగా న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ బి.సి ల దుస్థితికి ఇప్పటి వరకు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, బిజెపి లదేనని అన్నారు. ఎన్నికల ఎజెండాలో కుల జనగణన చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో పొందుపరచిన విధంగా కుల జనగణన జరిపి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బి.సి హక్కుల ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లి రాజ్యాధికారం సాధించాలని అన్నారు. తీర్మానాలు ఒబిసి న్యాయవాదుల సదస్సు ముఖ్యమైన తీర్మానాలు చేసింది. కామారెడ్డి డిక్లరేషన్, మండల్ కమీషన్ నివేదికను అమలు పరచాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వ సహకారం అందించాలని, మహిళా బిల్లులో బి.సి కోటా ఇవ్వాలని, న్యాయవాదులపై దాడులను అరికట్టే చట్టం, బి.సి భవన్ నిర్మాణం, డిల్లిలో తెలంగాణ న్యాయవాదులకు విశ్రాంతి భవనం, హైదరాబాద్ లో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు, కొత్త చట్టాలను పునఃసమీక్షించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హై కోర్టు న్యాయవాది జస్టిస్ సూరేపల్లి నంద, తెలంగాణ ప్రభుత్వ మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్ ప్రసాద్, మధ్యప్రదేశ్ సీనియర్ న్యాయవాది వినాయక్ ప్రసాద్ షా, బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్, బి.శంకర్, రాపోలు భాస్కర్, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, కాంగ్రెస్ లీగల్ సెల్ పొన్నం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం అశోక్ గౌడ్, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర అధ్యక్షులు పొన్నం దేవారాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎన్ జె సాంసన్, ఉపాధ్యక్షులు పూస మల్లేష్, సదస్సు ఆర్గనైజర్లు న్యాయవాదులు సాయిని నరేందర్, సామ హేమలత, ఐల కొమరయ్య, తుల రాజేందర్, ఆకుల అర్జున్, ఎం సుమలత, టి లక్ష్మిదేవి, చెక్కిల్ల మహేష్, శ్రీకాంత్ చిందం, గోద వెంకటేశ్వర్లు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన న్యాయవాదులు లడే రమేష్, చంద్ర ఋషి, భుజంగరావు, హస్సేన్, పులి సత్యనారాయణ, సత్యనారాయణ రెడ్డి, కూనూరు రంజిత్ గౌడ్, సుందర్ రామ్, సుమిత్ర, రూప, దయాల సుధాకర్, సాజిత్ పాషా, విజేందర్, శ్యామ్, జూకూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఏకమై హక్కుల సాధనకై పోరాడాలి

- బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ యాదవ్
- ఆప్ కీ బార్ బీసీ సర్కార్ సకారం కోసం కొట్లాడుదాం: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- బీసీలు ఏకతాటిపైకి రావాలి: శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్
- గ్రామ స్థాయి నుంచి బీసీ నినాదాన్ని బలోపేతం చేయాలి: మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ మధుసూదనాచారి
- ఓరుగల్లు కేంద్రంగా బీసీ ఉద్యమం: మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలు ఉద్యమించాలిరిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు బీపీ మండల్, శంకర్ బీసీల కోసం ఎంతో పోరాడారని వారన్నారు. ఆదివారం కాజీపేట ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వరంగల్ కన్వీనర్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో , అధ్యక్షత ఆదివారం రోజున బీసీల సమర శంఖారావం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ యాదవ్, శాసనమండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, డా. వినయ్ కుమార్ హాజరై మాట్లాడారు. బీసీలు ఏకమై హక్కుల సాధనకై పోరాడాలని బీపీ మండల్ మనవడు, ప్రొఫెసర్ సూరజ్ మండల్ యాదవ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, చివరకు ఈడబ్ల్యూఎస్ వారికి సైతం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కానీ బీసీ జనాభా లెక్కించరని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు




మాట్లాడవని అన్నారు. కాంగ్రెస్ బీసీ కులగణన అనడం సంతోషమని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సైతం బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. కానీ గత పదేండ్లలో యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిందని అన్నారు. స్కాలర్‌షిప్‌లను రద్దు చేసిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను కార్పొరేట్ పరం చేస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో నీట్, అగ్నివీర్, ఈడబ్ల్యూఎస్ వంటి ఎన్నో కోట్ల కుటుంబాలను ప్రభావితం చేశాయని, వాటిపై పోరాటం చేయాలని కోరారు. బీసీ కులాలన్ని ఏకమై బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి బీసీ నినాదాన్ని బలోపేతం చేయాలని మాజీ స్పీకర్,ఎమ్మెల్సీ మధుసూదనాచారి కోరారు. బీసీ రిజర్వేషన్లు సాధించాలంటే గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బీసీ సంఘాలన్నీ ఏకమై ఉద్యమాన్ని నిర్మించాలని వివరించారు. బీసీ వాదాన్ని పెంపొందించి బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని ఎన్నికల్లో బీసీలు అధిక స్థాయిలో నిలబడి, విజయాలు పొందేలా కార్యచరణ రూపొందించాలని, ఉద్యమ తరహాలో బీసీ వాదాన్ని ప్రజల్లో నింపాలని కోరారు. బీసీల్లో చైతన్యం మొదలైందని అన్నారు. ఓరుగల్లు కేంద్రంగా బీసీ ఉద్యమం మొదలైందని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బీపీ మండల్ జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న వారి అరెస్టులను ఖండిస్తున్నామని అన్నారు. బీసీలందరు కలిసి రాజ్యాధికారం కోసం కొట్లాడుదామని అన్నారు. బీసీ కోసం పోరాడిన మహనీయుల చరిత్రను నేటి తరానికి తెలియజేయాలని సూచించారు. బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బీసీలు పార్టీలకు అతీతంగా కలిసి బీసీ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బీసీలు ఉద్యమించాలసిన తరుణం ఆసన్నమైంది అని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు అన్నారు. బీసీల రిజర్వేషన్ విషయంలో కొన్ని అడ్డంకులు ఉన్న పోరాటంతో అన్ని సాధించవచ్చు అని అన్నారు. చట్ట సవరణలు రాజ్యాంగ సవరణలతో బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీపీ మండల్, శివ శంకర్ బీసీల కోసం ఎంతో పోరాడారని డా. వినయ్ కుమార్ అన్నారు. బీసీల ఉద్యమంలో తెలంగాణ బిడ్డ, మాజీ కేంద్రమంత్రి, శివ శంకర్ గారి పాత్రను మరువలేనిదని తెలిపారు. మాజీ జెడ్పి చైర్మన్ సమ్మన్న, రాజయ్య యాదవ్, సతీష్,తాడిశెట్టి క్రాంతి కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ప్రొఫెసర్ విజయబాబు, దారం జనార్ధన్ ప్రొఫెసర్, కృష్ణ బెనర్జీ వేణుమాధవ్ గౌడ్,పులి రజనీకాంత్ ముదిరాజ్, నరెడ్ల శ్రీధర్, రఘు, గుర్రపు రవీందర్ గౌడ్ గొల్లపల్లి వీరస్వామి, గోలి సుధాకర్ మున్నూరు కాపు, బుద్ధ వెంకన్న, దవ్వ కనకరాజు,మాచర్ల శరత్ చంద్ర, పాలపెల్లి రామ్మూర్తి, నలబాల రవికుమార్, సగర కొండి కృష్ణ గౌడ్, నలుబోలా అమర్, తాడిచెట్టి కార్తీక్, ప్రవీణ్, రఘు, వివిధ కులసంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మా కుమారీస్ మార్గాన్ని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తోంది: సీఎం

**హైదరాబాద్, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాంత్రికంగా మారిన ఆధునిక మానవ జీవితంలో శాంతి, సమాధానాలు తప్పనిసరి అవసరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజాన్ని శాంతియుత మార్గంలో నడిపించడంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆశయాలకు దగ్గరగా తెలంగాణ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తెలిపారు. రైతుల సంక్షేమం,డ్రగ్స్ వంటి మహమ్మారుల నుంచి యువతను కాపాడి,వారికి సాధికారత నేర్పడంలోనూ బ్రహ్మ కుమారీస్ మార్గాన్ని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తోందని చెప్పారు. మౌంట్ అబూ (రాజస్థాన్) తర్వాత హైదరాబాద్‌లో బ్రహ్మ కుమారీల శాంతి సరోవర్ ఉండటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని "బ్రహ్మ కుమారీస్ – శాంతి సరోవరం" 20వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,తుమ్మల నాగేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ,రైతుల ఆత్మహత్యల్ని నివారించి, చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల రుణమాఫీకి రూ. 31వేల కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా,డ్రగ్స్ పేరు వింటేనే భయపడేలా నార్కోటిక్స్ టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామని, ప్రముఖ పారిశ్రామికవేత్తల సారథ్యంలో ఈ యూనివర్సిటీ నడుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. శాంతి సరోవరం లీజ్ పొడిగింపుతో సహా అన్ని విషయాల్లో బ్రహ్మ కుమారీలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. మౌంట్ అబూలో జరగబోయే బ్రహ్మ కుమారీల గ్లోబల్ సదస్సులో పాల్గొంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.



# రేడియో శ్రోతలకు ఘన సన్మానం

**● మదర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం: కుసుమ లింగమూర్తి**

**● మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి**



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ ఆధునిక కాలంలో రేడియో విని ఆనందించేటు వంటి శ్రోతలు ఉండటం అభినంద నీయమని మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా వరంగల్ కాశిబుగ్గ లోని మదర్ ఫౌండేషన్ కార్యాలయంలో మదర్ థెరిసా జయంతి సందర్భంగా రేడియో శ్రోతలను కార్యక్రమానికి ముఖ్య అతిథి మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాల నుండి వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచినటువంటి వారికి అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నటు వంటి ఏకైక స్వచ్ఛంద సంస్థ మదర్ ఫౌండేషన్ అని అన్నారు. ఈ సంవత్సరం మదర్ థెరీసా జయంతి సందర్భంగా శ్రోతలను సన్మానించడం జరిగిందని, వివిధ ప్రాంతాల నుంచి,వివిధ జిల్లాల నుంచి కూడా శ్రోతలు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. మదర్ ఫౌండేషన్ సంగీత, సాహిత్య,సామాజిక, స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు, డాక్టర్లకు, లాయర్లకు, సినీ కళాకారులకు, వివిధ స్వచ్ఛంద సంస్థల సేవా ప్రతినిధులకు అనేక అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు.గత 40 సంవత్సరాల నుండి ఇప్పటికీ కూడా రేడియో నే వింటూ ఆ కార్యక్రమాలకు వారి యొక్క అభిప్రాయాలను ఉత్తరాల ద్వారా తెలుపుతూ వారి స్వ భిమానాన్ని చాటుతున్నటువంటి రేడియో శ్రోతలు ఉండడం, కొన్ని సంవత్సరాల కిందటే వారు ఒక అసోసియేషన్ గా ఏర్పడడం గర్వించదగ్గ విషయమని అన్నారు.విశిష్ట అతిథి అలయన్స్ క్లబ్ సౌత్ ఇండియా మల్టిపుల్ జాయింట్ సెక్రెటరీ, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ కుసుమ లింగమూర్తి మాట్లాడుతూ.. మదర్ ఫౌండేషన్ సేవలు అద్భుతమని అన్నారు. ఆకాశవాణి పై మక్కువతో ఒక శ్రోత తన చేతి పైన ఆకాశవాణి పచ్చబొట్టు వేసుకోవడం కూడా గర్వించదగ్గ విషయమని అన్నారు. వీరిని గుర్తించి సన్మానించినటువంటి మదర్ ఫౌండేషన్ అధ్యక్షులు మోటె చిరంజీవిని అభినందించారు.మదర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తులసి, రేడియో శ్రోతల సంఘం అధ్యక్షులు గోనె రవి, ప్రధాన కార్యదర్శి అమరేందర్,శ్రోతలుదాసి రామచంద్రం,గట్ల వెంకటేష్, గంగు మహేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి..

**● 50% పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**● రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వెలిశోజు రామ మనోహర్**



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ప్రకటించారు. ఇప్పుడు తాజాగా ప్రకటించిన విధానం మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని తెలియజేసారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్, సర్వీస్ లో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ, చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించక పోవటం, పైగా ఐచ్ఛికమ్ అని పేర్కొనటంలోనే అసలు మోసం దాగి వుందని, అందుకే దీనిని వ్యతిరేకించాలని అన్నారు. ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీస్ ను బట్టి 50% పెన్షన్ ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నాను.

# మానవతావాది డాక్టర్ మారుపాక రాధాకృష్ణ

**● వరంగల్ పాలిటెక్నిక్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. మారుపాక రాధాకృష్ణ దాతృత్వానికి ధన్యవాదాలు**



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక, సరైన వేదిక శ్రీ రామకృష్ణ సేవా సంస్థ అని గుర్తించి ఉదారంగా లక్షరూపాయల విరాళాన్ని ప్రకటించి, చెక్ అందించిన మానవతావాది డాక్టర్ మారుపాక రాధాకృష్ణ అని శ్రీ రామకృష్ణ సేవ సంస్థ అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి అన్నారు. సంస్కృతీ- సంప్రదాయాలను పాటిస్తూ శ్రీ రామకృష్ణ సేవా మందిర్ కార్యక్రమాల ద్వారా ప్రజల మన్ననలు పొందడం విధితమే.. ఈ నేపథ్యంలో బాల-బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే సేవా కార్యక్రమాలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డా. మారుపాక రాధాకృష్ణ ప్రభావితులయ్యారు. భవిష్యత్తరాలలో హైందవ సంస్కృతీ సంప్రదాలయాలను పాటించే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనేది వారి అభీష్టం. వారి తల్లిదండ్రులు కీ.శే. మారుపాక అన్నమ్మ-నాగన్నల సంకల్పం కూడా అదే. అందుకు సరైన వేదిక శ్రీ రామకృష్ణ సేవా సంస్థ అని గుర్తించి ఉదారంగా లక్షరూపాయల విరాళాన్ని ప్రకటించి, వారి తల్లి-దండ్రుల ఆశయాన్ని గౌరవించి, ఎస్బీఐ బ్యాంకు చెక్కును వెంటనే ఇచ్చినందుకు సేవా సమితి పక్షాన అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




# మహిళలు ఆర్థిక సాధికారత సాధించినప్పుడే నవ సమాజ నిర్మాణం

**● మైనారిటీస్ ఇంటలెక్చువల్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్‌లను సర్టిఫికెట్లను అందజేసిన ఎంపీ డా.కడియం కావ్య**




**హనుమకొండ ప్రతినిధి: ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహిళలు ఆర్థిక సాధికారత సాధించినప్పుడే నవ సమాజ నిర్మాణం జరిగి సమాజం పురోగతి సాధిస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఆదివారం వరంగల్ ముస్లిం కమ్యూనిటీ సెంటర్ లో మైనారిటీస్ ఇంటలెక్చువల్ ఫోరం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు కుట్టు మిషన్ లను సర్టిఫికెట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. మహిళకు ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణ అనంతరం వారి కాళ్ళ మీద వారు నిలబడే విధంగా సొంతంగా ఒక కుట్టు మిషన్ కూడా అందిస్తున్న ఎం ఐ ఎఫ్ సొసైటీని ఎంపీ అభినందించారు. మహిళలు నేటి కాలంలో అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తున్నారని, ముఖ్యంగా ప్రభుత్వ ప్రైవేటు స్వయం ఉపాధి రంగాలలోనూ మహిళలు తనదైన ముద్రను వేసుకుంటున్నారన్నారు. అంతే కాకుండా వారి పిల్లలు కూడా ఉన్నత చదువులు చదివిస్తూ, కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు అన్ని విధాల తన సహకారం అందిస్తానాని ఎంపీ తెలియజేశారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను కొనసాగిస్తూ మరింత మంది మహిళలకు ఉపాధి కల్పించాలని ఎం ఐ ఎఫ్ సొసైటీ వారికి సూచించారు. అవసరమైతే తన ఎంపీ ఫండ్స్ నుండి సహకారం అందిస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని సాధికారత సాధించాలని ఎంపీ సూచించారు. ఎంఐఎఫ్ అధ్యక్షులు అనీస్ సిద్దిఖీ, వరంగల్ గ్రంథాలయ మాజీ చైర్మన్ అజీజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మీర్జా అజీజుల్లా, షాహెద్ మసూద్ పాల్గొన్నారు.

# నేడు గణపతి అర్ధ మండల(21రోజుల) దీక్షలు ప్రారంభం



**హనుమకొండ ప్రతినిధి: ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత 25సంవత్సరాల నుండి గణపతి దీక్షలు తీసుకుంటున్న భక్తులు క్రోధి నామ సంవత్సర గణపతి నవరాత్రోత్సవ కల్యాణోత్సవ వేడుకల సందర్భంగా అనంతానంద (బ్రహ్మశ్రీ అయినవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి) గురుదేవుల ఆశీస్సులతో నేటి నుండి 21 రోజుల అర్ధమండల గణపతి దీక్షలు ప్రారంభమవుతున్నాయి.. ఇప్పటికే 108,41రోజుల గణపతి దీక్షలు ప్రారంభమయ్యాయి.. లిగణపతి దీక్ష తీసుకోవడం వల్ల సకల కార్యసిద్ధి కలిగి కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.. వివిధ ప్రాంతాల నుండి గణపతి దీక్షలు తీసుకునే భక్తులకు దీక్ష మాలధారణకై అన్ని ఏర్పాట్లు పూర్తయినాయి అని ఆలయ పరిపాల నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ తెలిపారు.. గణపతి దీక్ష తీసుకొని స్వామి సన్నిధిలోని సేవ చేయు వారికి వసతులు, భిక్ష ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని దేవాలయ మేనేజర్ రవి చెప్పారు. పూర్తి వివరాలకు దేవాలయ సమాచార కేంద్రంలో సంప్రదించి ఇంకా గణపతి దీక్ష తీసుకునేవారు ప్రకటించిన తేదీలలో గణపతి దీక్షను తీసుకోవచ్చునాని గణపతి దీక్ష తీసుకొని సంకల్ప కార్య సిద్ధిని పొందవచ్చునని దేవాలయ వైదిక నిర్వాహకులు రాధాకృష్ణశర్మ అన్నారు...పూర్తి వివరాలకి 9347080055 నాకు సంప్రదించగలరు.. పూజ సామాగ్రి కొరకై దేవాలయ విక్రయ కేంద్రములో కూడా లభించును కావాల్సిన వారు అరున్ రెడ్డి 099086 29558 ముందుగా సంప్రదించగలరు.

# ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌లను శాస్త్రీయంగా వర్గీకరించాలి



**హసన్‌పర్తి, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సామాజిక, ఆర్థిక సర్వే కు కమిషన్ వేసి ఎస్సీ, ఎస్టి ల రిజర్వేషన్ లను శాస్త్రీయంగా వర్గీకరించాలన్నారు.ఎస్సీ ఉపకులాలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి రిజర్వేషన్ అనుకూల వ్యతిరేక వాదులు రెచ్చగొట్టె వాఖ్యలు చేసి అణగారిన కూలాల మధ్య మరింత అగాధాన్ని పెంచవద్దన్నారు. అలాగే డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ సుప్రిం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ, ఎస్టి ల పై నేటికి కొనసాగుతున్న అంటరానితనం, కుల వివక్ష , అణచివేత సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాలలో అభివృద్ధి పై అధ్యయానానికి ప్రత్యేక జాతీయ స్థాయి కమిషన్ వేసి ఎస్సీ ,ఎస్టి ల రిజర్వేషన్ లను శాస్త్రియంగా జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలని డిమాండ్ చేశారు. అణగారిన కులాల మధ్య మరింత అగాధాన్ని పెంచెందుకు మనువాదులు అగ్రకులాలు చేసె కుట్ర మాయలో పడి రిజర్వేషన్ అనుకూల, వ్యతిరేక వాదులు రెచ్చగొట్టె వాఖ్యలు చెయకుండా సహనంతో ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వివక్ష వల్ల రిజర్వేషన్ ఫలాలు అందక నేటికి ఊరికి దూరంగా అంటరానితనం, అవమానాలు ఆకలి కి గురవుతు స్థిర నివాసం లేకుండా సంచార జీవితం గడుపుతున్న ఎస్సీ, ఎస్టీ కులాలకు, కుటుంబాలకు మొదటి ప్రాధాన్యత గా వర్గీకరణ ఫలాలు అందించాలన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం జనాభా దామాషా గా వాటాను పంచుకొని కొటాను పెంచుకుందా మన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదికన కాకుండా తెలంగాణ కొణం లో వర్గీకరణ జరగాలన్నారు. రాష్ట్రం లో సైతం ఎస్సీ ఎస్టీ స్థితిగతుల అధ్యయానానికి కమిషన్ వెసి పెరిగిన జనాభా ప్రతిపాదిక రిజర్వేషన్ లను పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ల రిజర్వ్వేషన్లను రాష్ట్రం లో పెంచుతామనె హామిని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకొవాలన్నారు. క్రిమిలేయర్ ను కేవలం ఎస్సీ ఎస్టీ ల కె పరిమితం చెయకుండా ప్రధాన మంత్రి పదవి నుండి అన్ని స్థాయిలలో న్యాయ, పరిపాలన, విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో అన్ని కులాలలో క్రిమిలేయర్ ను అమలు చెయలన్నారు.జ్యాంగం లోని 341 ఆర్టికల్ పై పార్లమెంటు లో సమగ్రంగా చర్చించి రిజర్వేషన్ ల వివాదానికి శాశ్వత పరిష్కారం చేయాలన్నారు. రిజర్వేషన్ లలో ప్రమోషన్ లను సక్రమంగా అమలు చేయాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటికరణ చెస్తు ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా చెస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టాలని, ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ప్రైవెట్ రంగంలో రిజర్వేషన్ లను అమలు చేయాలన్నారు. రిజర్వేషన్ ల పరిరక్షణకు ఉద్యమించాలన్నారు. వర్గీకరణ డిమాండ్ నెరవెరినందున భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తున్న మనువాద బిజెపి చెర నుండి యంఆర్ పిఎస్ నేత మంద కృష్ణ మాదిగ బయటపడి డాక్టర్ అంబేద్కర్ చూపిన రాజ్యాధికారం కొసం ఐక్యపొరాటానికి సిద్ధం కావాలని కొరారు. సమాజ మార్పుకొసం జీవితాలను త్యాగం చేసిన మాలలను మనువాదులుగా చిత్రికరించడం మంద కృష్ణకు తగదన్నారు. యం అర్ పిఎస్ ఉద్యమానికి అనేక మంది మాలలు మద్దతు ఇచ్చారనె విషయాన్ని మరువద్దన్నారు. తోటి అణగారిన కులాల ను శత్రువులు గా, దొపిడి దారులు గా ముద్రలు వేయడం మానుకొవలన్నారు. దళితులు మనువాదానికి వ్యతిరేకంగా, భారత రాజ్యాంగ రక్షణకు ఐక్యపొరాటాలు చేయడమే తక్షణ కర్తవ్యం అన్నారు.



# మానవత్వం చాటుకున్న ఏసీపీ కిషోర్ కుమార్

**పరకాల, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):**కమలాపురం మండలానికి చెందిన అస్రీద్ 8వ తరగతి విద్యార్థి పట్ల పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ మానవత్వం చాటుకున్నారు.అస్రీద్ తల్లి చిన్న తనంలో చనిపోయారు. తండ్రి ఈ మాసంలో చనిపోయారు. దీంతో అస్రీద్ అనాధ అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఏసిపి కిషోర్ కుమార్ మానవతా హృదయంతో అస్రీద్ కు విద్యార్థికి నేను ఉన్నాను అని భరోసా ను ఇస్తూ.. నిత్యావసర వస్తువులు, రెండు జతల బట్టలు, షూస్,ఒక ట్రాక్ పెట్టే, బెడ్ షీట్, సబ్బులు, బకీట, బెల్ట్ తదితర వస్తువులను అందజేశారు. ఒక నిరుపేదనుఅక్కునచేర్చుకున్న ఏసీపీని పలువురు అభినందించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు




**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ మసబ్ ట్యాంక్ ఆడిటోరియం లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్ కార్యక్రమానికి రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిలుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు మర్యాద పూర్వకంగా కలిశారు.టిపిసిసి లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్, లీగల్ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిఆర్ఎఫ్ టీంతో కలిసి పనులను పర్యవేక్షించిన 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ- రజాలి

**- భారీ వృక్షం తొలగించడంతో డివిజన్ ప్రజలు సంతోషం వ్యక్తం..**



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కాజీపేట 63వ డివిజన్ లోని కూరగాయల మార్కెట్ సమీపంలో భారీ వృక్షం కూలిపోవడంతో స్థానికులు 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ- సయ్యద్ రజాలి సమాచారం ఇవ్వగా.., వెంటనే స్పందించి కార్పొరేటర్ డిఆర్ఎఫ్ టీం సమాచారం అందించిన వెంటనే డీఎస్ఓ దయాకర్ తన సిబ్బందితో వచ్చి భారీ వృక్షాన్ని తొలగించారు. వేగంగా స్పందించి వృక్షాన్ని తొలగించడం పట్ల డివిజన్ ప్రజలు, కాలనీవాసులు కార్పొరేటర్ విజయ శ్రీ రజాలిని అభినందించారు. 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలితో పాటు డిఆర్ఎఫ్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట పట్టణం 62వ డివిజన్ ప్యారడైజ్ గార్డెన్ లో ఆదివారం బీపీ మండల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను మర్యాద పూర్వకంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. కార్పొరేటర్ వెంట బొందియాల్, కూకట్ల రమేష్, ముప్పిడి శ్రీనివాస్ ఉన్నారు.





## కరీంనగర్ బస్టాండ్ వద్ద వాహనాలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు

**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ బస్టాండ్ వద్ద వాహనాలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు ద్విచక్ర వాహనాల నుండి నాలుగు చక్రాల వాహనాల వరకు తనిఖీలు నిర్వహించినట్టు ఎస్ ఐ తెలిపారు, ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేసే వారి వాహనాలను జప్తు చేసి వారి తల్లిదండ్రులకు పోలీసు స్టేషనుకు రావాలని చెప్పారు, హెల్మెట్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ లు లేకుండా వాహనాలు నడిపే వారికి జరిమాన విధించారు, ట్రాన్స్ పోర్ట్ వాహనాలను నడిపే వారి డ్రైవింగ్ లైసెన్స్ వాహన పేపర్లను తనిఖీలు చేశారు, పెండింగ్ చాలన్లు వుంటే వాటిని కట్టిపించారు, ఈ తనిఖిలలో ఎస్ ఐ ఇషాక్ అహ్మద్, హెూంగార్డు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మాంసం దుకాణాలు బంద్



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** 26న కృష్ణాష్టమి సందర్భంగా మాంసం దుకాణాలు మూసివేయ నున్నట్లు కరీంనగర్ నగరపాలక సహాయ కమిషనర్ వేణుమాధవ్ తెలిపారు. ఈ మేరకు అన్ని రకాల మాంసం దుకాణాలు బంద్ చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఇప్పటికే వ్యాపారులకు నోటీసులు జారీ చేసినట్లు వివరించారు, ఎవరైనా మాంసం విక్రయించినట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గంగాధర మండల ఆర్యవైశ్య సంఘం తరపున వనభోజనాల ప్రోగ్రాం



**గంగాధర, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి గంగాధర మండలంలోని గంగాధర మండల ఆర్యవైశ్య సంఘము సభ్యులందరూ కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకున్నారు. గణపతి టెంపుల్ మరియు కాసింపేట్ మానస దేవి టెంపుల్ మైలారం మల్లన్న దేవుని టెంపుల్ బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి దర్శనము భోజన కార్యక్రమాలు జరుపుకు న్నాము మహిళలు కోల నృత్యంతో ఆటలు పాటలు జరుపుకున్నారు.

## మందకృష్ణ మాదిగను కలిసిన ఎంఎస్పీ పార్టీ కార్యదర్శి పుట్ట రవి

**హసన్‌పర్తి, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ సాధన కోసం సుదీర్ఘమైన పోరాటం 30 సంవత్సరాలు ఈ దేశంలో కుల సంఘ ఉద్యమం నడిపించిన ఏకైక వ్యక్తి మందకృష్ణ మాదిగ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ తీసుకున్న నిర్ణయానికి ఉభయ తెలుగు రాష్ట్రాలు వివిధ రకాల ఉద్యమ రూపకల్పన సామాజిక న్యాయం కోసం ఎస్సీ 59 కులాలకు సమాన న్యాయం జరగాలని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు స్ఫూర్తితో ముందుకు నడిపి అప్పుడు ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలతో చర్చలు జరిపి ప్రభుత్వాలపైన ప్రజాస్వామ్య ఉద్యమం నడిపిన మంద కృష్ణ మదిగ. నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ కోసం ఇచ్చిన మాట ప్రకారం సుప్రీంకోర్టు ద్వారా సాధించి పెట్టిన ఘనత గౌరవం నరేంద్ర మోడీ. మాదిగలు ఎమ్మార్పీస్ ఉద్యమం ఎప్పుడు కూడా రుణపడి ఉంటుంది బిజెపి రాష్ట్ర జిల్లా గ్రామ మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తు ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ అనుగుణంగానే నియామకాలు జరిగించాలని ప్రభుత్వానికి పిలుపునిచ్చారు.



## మంత్రిజీ ఒక హైదరాబాద్ మాత్రమే కాదు, జిల్లాల వ్యాప్తంగా కబ్జాలకు గురైన భూములను కాపాడండి...

**● తీన్మార్ మల్లన్న టీమ్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముహమ్మద్ అఖీల్ పాషా**



**కరీంనగర్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గజిట్లో ఉన్న వక్ఫ్ బోర్డ్ భూములను ఆక్రమించి, అక్రమ పట్టా చేయించుకొని, అంగరంగ వైభవంగా ఫామ్ హౌజ్ నిర్మించుకొని రాజభోగాలు అనుభవిస్తున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వక్ఫ్ బోర్డ్ భూములను కాపాడాలని... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తో సహా మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి, కరీంనగర్ పోలీస్ కమిషనర్, రూరల్ ఏసీపీ,కలక్టరేట్,ఆర్డీఓ, ఎమ్మార్వోకి, ఇంత మంది నాయకులకు, అధికారులకు ఫిర్యాదు చేసాను. అయినా ఎందుకు స్పందించలేదు...? వక్ఫ్ బోర్డ్ భూములు ప్రభుత్వ ఆస్తులు కావా...? వాటిని కాపాడే బాధ్యత మీది కాదా అని కరీంనగర్ జిల్లా ప్రజల తరపున సోషల్ వర్కర్ గా నేను ప్రశ్నిస్తున్న...

## బీపీ మండల్ జయంతి, వీరి వల్లనే బీసీలకు రిజర్వేషన్లు...



**సూర్యాపేట, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాబు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ జయంతి కార్యక్రమం జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో 60 ఫీట్ల రోడ్లో మహర్షి డిగ్రీ కళాశాలలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ వూర రామూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి బీపీ మండల్ వల్లనే బీసీలకు విద్య, ఉద్యోగాలో 27% రిజర్వేషన్లు వచ్చాయని తెలియజేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శీలం యాదగిరి మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు అండగా ఉన్నది బీపీ మండల్, వారి ఉద్యమ స్ఫూర్తితో 1993 నుండి బీసీలకు 27% విద్యా ఉద్యోగులో రిజర్వేషన్లు పొందుతున్నారు అని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వము సమగ్ర కులగణన జరిపి చట్టసభలలో వెనకబడిన తరగతులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సభా అధ్యక్షులు జనార్ధన్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలో బీపీ మండల్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. భారతదేశంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయి, ఇప్పుడు జరగవలసిన ఉద్యమం బీసీల రిజర్వేషన్ల ఉద్యమం, మండల్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి బీసీ బిడ్డ మన రిజర్వేషన్ల కోసం పోరాడవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసయ్య, ముద్దం బిక్షపతి, తోట శ్రీనివాస్,గోపీనాథ్, జటంగి వీరస్వామి,వెంకట్, వీరబోయిన లింగయ్య,భారి అశోక్,పల్లెటి రమేష్,మధుకర్, మహేష్, రాజేష్, మల్లేష్, శ్రీను,నగేష్,అమర్ సింగ్‌లు పాల్గొన్నారు.

## సిటిజన్ కాలనీ రోడ్ నం:2లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చెప్పటిన బొమ్మకల్ మాజీ సర్పంచ్



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** పట్టణంలోని బొమ్మకల్ గ్రామపంచాయితీ, పరిదిలో గల సిటిజన్ కాలనీ రోడ్ నం:2 లో మొక్కలు నాటే కార్యక్రమం చెప్పట్టారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొమ్మకల్ మాజీ సర్పంచి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. మొక్కల సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందడమే కాకుండా సకాలంలో వర్షం కురుస్తుందన్నారు. వాతావరణాన్ని సమతుల్యత ఉంచడానికి చెట్లు ప్రధాన భూమికను పోషిస్తాయన్నారు, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్ మాజీ సర్పంచి పురుమాళ్ళ శ్రీనివాస్,9వ వార్డు సభ్యుడు వాజిద్ అలీఖాన్ మరియు సిసిడిసి సభ్యులు మరియు సిటిజన్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి న్యాయవాదుల సదస్సుకు తరలి వెళ్లిన వరంగల్ న్యాయవాదులు..

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ లీగల్ ప్రొఫెషనన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లో జరిగిన బి.సి న్యాయ వాదుల రాష్ట్ర సదస్సుకు వరంగల్, హన్మకొండ న్యాయవాదులు తరలి వెళ్ళారు. వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బార్ అససియేషన్ల ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, హన్మకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి లడే రమేష్, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు దయాల సుధాకర్, విజేందర్, శ్యామ్, విక్రమ్, కూనూరు రంజిత్ గౌడ్, సుందర్ రామ్, సత్యనారాయణ రెడ్డి, సురేందర్, గట్టు రవి, సాజిత్, ముకుందరావు, రాజ్ కుమార్, పిల్లి కార్తీక్, అనిల్, పండగ శ్రీనివాస్, రామనాథం తదితరులు తరలి వెళ్ళారు. బి.సి లకున్న ప్రధాన సమస్యలైన బి.సి కుల జనగణన, న్యాయ వ్యవస్థలో జనాభా దామాషా ప్రకారం వాటా, మహిళా బిల్లులో బి.సి కోటా, చట్టసభల్లో వాటా లాంటి ముఖ్యమైన అంశాలపై జరుగు సదస్సుకు తెలంగాణ రాష్ట్ర బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు బి.సి కమీషన్ చైర్మన్ వకులాబరణం కృష్ణ మోహన్, ప్రొఫెసర్ సింహాద్రి, ఇతర రాష్ట్రాలకు చెందిన సీనియర్ న్యాయవాదులు ఎస్ బాలన్, వాసంతి నల్వాడే, వినాయక్ ప్రసాద్ షా లాంటి ప్రముఖులు ప్రసంగిస్తారని వారు తెలిపారు.




## కేఎన్ఆర్ 9వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అల్లం కనక లక్ష్మీ 10వ డివిజన్ అధ్యక్షురాలిగా శ్రీమతి బూర్ల అంజలి నియామకం ...



**కరీంనగర్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణ పరిధిలోని కోతి రాంపూర్ 9వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా అల్లం కనక లక్ష్మిని,10వ డివిజన్ అధ్యక్షురాలుగా బూర్ల అంజలను నియమిస్తూ నేడు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి, జారీచేసిన నియామక పత్రాలను ఆయా డివిజన్లకు చెంది పలువురు మహిళా నేతల సమక్షంలో మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పడిశెట్టి భూమయ్య, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని చంద్రయ్య గౌడ్ అందజేయడం జరిగింది.తన నియామకానికి సహకరించిన జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,మరియు జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి నూతనంగా నియమితులైన మహిళా నేతలు కృతజ్ఞతలు తెలియజే యడంతోపాటు తనకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి విశ్వాసం విధేయత చూపుతానని తెలిపినారు.

## ఎమ్మెల్యేలు పార్టీ మారితే పదవిని రద్దు చేయాలి..

- **కాంగ్రెస్‌తో ఐక్యత ఉన్నా సమస్యలపై పోరాటం**
- **హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చొద్దు**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఒక పార్టీ నుండి గెలిచి మరో పార్టీలోకి మారే ఎమ్మెల్యేల పదవిని తక్షణమే రద్దు చేసే విధానం రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు పార్టీ మారితే చట్టంలో ఉన్న లొసుగులతో అనర్హత విషయం ఏళ్ల తరబడి నానుతున్నదని, పార్టీ మారితే వెంటనే పదవి రద్దు చేయాలన్నారు. అలాగే నియోజకవర్గ ప్రజలను మోసం చేసినందుకు క్రిమినల్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ అస్థిత్వ పోరాటం చేస్తున్నదని, పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. పార్టీ ఫిరాయింపుల వల్ల గతంలో నష్ట పోయినందున కాంగ్రెస్ పార్టీ కూడా వాటిని ప్రోత్సాహించ వద్దన్నారు. ఇటీవల అసెంబ్లీలో సరైన విధంగా చర్చలు జరుగడం లేదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం వాగ్వివాదానికే సమయం సరిపోతున్నదని అన్నారు. రెండు పార్టీలు నిర్మాణ పద్దతులలో మాట్లాడకుండా గందరగోళం సృష్టించి సమయం వృదా చేస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత కారణంగానే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని సకాలంలో నెరవేర్చే దిశగా సాగాలన్నారు. నేటికి ఫీజు రీఎంబర్స్ మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలు, గ్రామ పంచాయతీలలో పనులకు పెండింగు బిల్లులు తదితర సుమారు 70వేల కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉందని, అలాగే సాకులు చెప్పకుండా అర్హులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, ప్రభుత్వం రూ. 31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలలో రూ. 18,540 కోట్లు మాత్రమే మాఫీ చేశారని అన్నారు. రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ లో హైడ్రా పేరుతో సామాన్యుల ఇండ్లు కూలగొట్టడం సరికాదని, దశాబ్దాల నుండి నివసిస్తున్న వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, హైడ్రా వలన పేదలకు నష్టం జరుగకుండా చూడాలని కోరారు. కాగా హనుమకొండలో మూడు రోజుల పాటు జరిగిన పార్టీ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలలో నిర్మాణ పరంగా చర్చలు జరిగాయని,ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతో ఒకవైపు ఐక్యంగా ఉంటూనే మరోవైపు సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. తాము స్వతహాగా బలపడుతూనే అవసరం అయితే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మిత్రపక్షాలతో కలిసి ముందుకు సాగుతామని చెప్పారు. ఇటీవల కాలంలో కమ్యూనిస్టులు లేని లోటును ప్రజలు గుర్తిస్తున్నారని, అసెంబ్లీలో ఒక్కరం ఉన్నా సమస్యలపై గళం ఎత్తుతున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పనిచేస్తామన్నారు. అలాగే సెప్టెంబర్ 2న అధిక ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే ధర్నాలలో పాల్గొంటామన్నారు. సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, ఎన్. బాలమల్లేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్,, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, షేక్ బాష్ మియా,ఎన్.అశోక్ స్టాలిన్,మండ సదాలక్ష్మి, నాయకులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, బాషబోయిన సంతోష్, కొట్టెపాక రవి,కె.వెంకటరమణ,యేషబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షలకు పైనున్న రుణాలను వెంటనే మాఫీ చేయాలి

**● రెండు లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని కట్టకున్న రైతుల అకౌంట్లో రెండు లక్షల రూపాయలు జమ చేయాలి ● టేకుమట్ల ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు రేణికుంట్ల శంకర్**



**టేకుమట్ల, 25(పిసిడబ్ల్యూ న్యూస్):** రెండు లక్షల లోపు రుణాలు ఎలా మాఫీ చేశారో అలాగే రెండు లక్షలకు పైన రుణం ఉన్నప్పటికీ రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి ఆ రైతులను ఆదుకోవాలని టేకుమట్ల ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల కంటే ఎంత రుణం తీసుకున్న రెండు లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ నుండి విముక్తి కల్పిస్తామని చెప్పి ఇప్పుడు రెండు లక్షల వరకు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి పూర్తిగా చేశామని చెప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటుగా ఉందని ఎద్దేవా చేశారు. రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ ఎలా చేశారో అలాగే రెండు లక్షల పైనున్న రుణాలు కలిగిన రైతులకు వెంటనే రెండు లక్షల వరకు వారి ఖాతాలలో జమ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రెండు లక్షల రూపాయల పైన రుణాలు కలిగిన రైతులకు వెంటనే రెండు లక్షల రూపాయల రుణాన్ని మాఫీ చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులమంతా మా నాయకుడు పెద్దలు మందకృష్ణ మాదిగ తో పాటు మేము కలిసి రైతుల పక్షాన నిలబడి మాఫీ అయ్యేంతవరకు రాస్తారోకులు దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మూఢనమ్మకాల వ్యతిరేక చైతన్య కార్యక్రమం

● సంస్కృతి సమాజ పరిణామం అనే అంశంపై ఒక్కరోజు అవగాహన కార్యక్రమాన్ని స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించారు





**కాప్రా, జోహార్ నగర్ ప్రతినిధి, ఆగస్టు 25(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సమాజం సంస్కృతి పరిణామం అనే అంశంపై ప్రముఖ విజ్ఞానవేత్త, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు శ్రీ టి రమేష్ గారిచే 25 8 2024 ఉదయం 11 గంటలకు ఈసీఐఎల్ కమలానగర్ రౌండ్ బిల్డింగ్ దగ్గర లైన్స్ క్లబ్ హాల్ లో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో శాస్త్రీయ దృక్పథంతో సంస్కృతిని ఎలా అధ్యయణం ఎలా చేయాలో వివరంగా అందరికీ అందరికీ అర్థమయ్యే భాషలో వివరించారు. ముందుగా స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గౌడుగు యాదగిరిరావు ఆహ్వానం పలకగా అధ్యక్షులుగా విజ్ఞాన వేత్త కర్ర మల్లేశం గారు వ్యవహరించారు. వారు మాట్లాడుతూ సమాజంలో శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించుకుంటూనే పాలకులు, మనువాదులు మూఢనమ్మకాలు పెంచి పోషిస్తున్నారని అన్నారు. వాటిని వదులుకొని శాస్త్రీయ దృక్పథంతో పురోభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు. ప్రధాన వక్త టి రమేష్ గారు మాట్లాడుతూ మానవుడు ఏర్పడటానికి అనేక కోట్ల సంవత్సరాలు జరిగాయని అందులో ఏకకణ జీవి ఏర్పడటమే కోట్ల సంవత్సరాల సమయం జరిగిందని చెప్పారు. ఆఫ్రికా ఖండంలో మానవులు ఏర్పడి వివిధ ప్రాంతాలకు తరలి వెళ్లారని ఆదిమజాతిగా అనేక పరిణామాలు జరిగాయని చెప్పారు. ఆదిమ దశలో ప్రకృతి ఆరాధనలు ప్రకృతిని అర్థం చేసుకోవటం దాని ద్వారా విజ్ఞానాన్ని సంపాదించడం జరిగింది అని చెప్పారు. తర్వాత కాలంలో భారతదేశంలో ఏర్పడిన జాతులు వాటి సంస్కృతి సమున్నతంగా వెలిగిందని చెప్పారు. అయితే తర్వాత కాలంలో మనువాద సంస్కృతి కుల విభజనల ద్వారా అంటరానితనం లాంటివి జరిగాయని అన్నారు. ఆదిలో చార్వాకులు తర్వాత కాలంలో బౌద్ధులు జైనులు సనాతన క్రతులకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలను చైతన్య పరిచారని చెప్పారు. ఆనాడు ఖగోళ శాస్త్రం, జీవశాస్త్రం అలాగే అనేక శాస్త్రాలు అభివృద్ధి అయ్యాయని చెప్పారు. దానిని బ్రాహ్మణీయ భావజాలంతో విజ్ఞానానికి మూఢనమ్మకాలను జోడించి ఇదే సంస్కృతి అని ప్రచారం చేశారని చెప్పారు. ప్రజల వివిధ తరగతుల సంస్కృతిని జానపద కళలను అసలు కళలే కావని, వాటన్నింటినీ నిరాకరించి వాళ్ళు చెప్పినది కళలుగా ప్రచారం చేస్తున్నారని చెప్పారు. నిజమైన కలలు ప్రజా కలలని వాటి సంస్కృతి నిజమైన సంస్కృతి అని చెప్పారు. నిజమైన సంస్కృతిని సాధన కొరకు దానిని నిలబెట్టుకోవడం కోసం అందరూ పని చేయాలని చెప్పారు. అనంతరం గౌడుగు యాదగిరిరావు వందల సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, గిరీష్, గోవిందరావు, గద్దల నరసింహారావు, ఈ బీ చారి, ఈసీఐఎల్ నరసింహారావు, రాజమల్లు, శివన్నారాయణ, కె బాలు, కే గౌతమ్,జయరాజ్, వెంకటేశ్వరరావు, కర్రె మల్లేష్, రషీద్, పుష్ప రాజ్, ఉదయ భాస్కర్, గగన్ కుమార్, ప్రసాద్ బాబు, శివకుమార్, సాయి సుధీర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో నీళ్లు లేక వీధికి ఎక్కిన విద్యార్థినులు

● వీరిని పట్టించుకునే వారే కరువయ్యారు

● వసతిగృహం పై పూర్తి బాధ్యతలు తీసుకోలేదంటున్నా అంటున్న వార్డెన్





**తొర్రూర్ ప్రతినిధి, ఆగస్టు 25 (పీసీడబ్ల్యు న్యూస్):** అసలే ఆడపిల్లలు తల్లిదండ్రులను వదిలేసి ఉన్నత విద్య కోసం వసతిగృహాలలోకి వస్తే వారి ఆలనా పాలన చూసుకునే నాథులే కరువయ్యారని ఆ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏమి తింటున్నారు, ఎలా ఉంటున్నారో అన్ని రకాల వసతులు వారికి కల్పించారా అనేదే అందరినీ కలిసి వేస్తున్న ప్రశ్న. రెండు మూడు నెలలకు ఒకసారి మహిళా అధికారులు గిరిజన వసతి గృహాన్ని తనిఖీ నిర్వహిస్తే బాగుంటుందని పరిశీలకులు కొందరు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో వారికి పూర్తిగా రక్షణ కరువైందని చెప్పవచ్చు. అసలే ఆదివారం అందరికీ సెలవు దినం రాత్రి సమయంలో ఏమి తిన్నారు ఎలా ఉన్నారు? ఎవరికి తెలియదు. ఉదయం 10 గంటల వరకు వారి మంచి చెడ్డలు చూడాల్సిన వార్డెన్ రాకపోవడంతో ఎవరికి చెప్పుకోలేక వారి అవసరాలకు కావలసిన నీరు వాటర్ ట్యాంక్ లో లేకపోవడంతో బకెట్లతో విద్యార్థులు వీధులలో ఉన్న గృహాలలో ఇంటింటికి వెళ్లి నీ రు తెచ్చుకునే దృశ్యం పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ దృష్టికి వచ్చింది. ఇదేమిటని వారిని ప్రశ్నించగా ఉదయం లేచిన దగ్గర నుండి ఇప్పటివరకు (సమయం10) అయినప్పటికీ ఎవరికి చెప్పుకోవాలో తెలియక మా అవసరాల కొరకు ఇలా బయటికి రావాల్సి వచ్చింది అని పేర్కొన్నారు. గిరిజన వసతి గృహానికి అతి సమీపంలోనే ఉన్నదని విషయాన్ని తెలుసుకొనివార్డెన్ మధురిమను వివరణ కోరగా గిరిజన మహిళ వసతిగృహంపై పూర్తి బాధ్యతలు తీసుకోలేదని సమాధానం ఇచ్చారు. గిరిజన వసతి గృహం లో వారు పడుతున్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# భారతీయస్టేట్ బ్యాంకులో(ఎస్‌బిఐ) కమ్ముకున్న పొగలపై ఆస్తి నష్టం ఏమీ జరగలేదు ప్రజలు అపోహలు నమ్మకండి

● బ్యాంకు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు మంటలను ఆర్పి వేశారు




**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 25(పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాంకులో ఆదివారం ఉదయం బ్యాంకులో నుండి పొగలు రావడంతో స్థానికులు వెంటనే స్టేట్ బ్యాంకు మేనేజర్ కు అలాగే పోలీస్ స్టేషన్ కి, ఫైర్ సర్వీస్ కు విషయం తెలిపినట్లుగా స్థానికులు పేర్కొన్నారు. ఈ విషయంపై వెంటనే స్పందించినతొర్రూర్ సిఐ జగదీష్ పోలీస్ సిబ్బందితో స్టేట్ బ్యాంకుకు చేరుకున్నారు. అది ఆదివారం సెలవు దినం కావడంతో బ్యాంకు మూసి ఉన్నదని మేనేజర్ వచ్చిన అనంతరం షట్టర్ తెరిచి లోపలికి వెళ్లి పరిశీలించగా ఒక మానిటర్ మరియు ప్రింటర్ షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోవడం తప్ప మరి ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదని సీఐ జగదీష్ పేర్కొన్నారు. బ్యాంక్ సిబ్బంది పోలీసులు స్థానికులు మంటలను ఆర్పి వేసి బ్యాంకులు సాధారణ స్థితికి తీసుకువచ్చారు.ఈ సంఘటన జరుగుతున్నప్పుడు స్థానికులు భారీ ఎత్తున ఆ ప్రాంతంలో గుమి కూడటంతో బ్యాంకులో ఏదో జరిగిపోయిందని ప్రచారం కొనసాగింది. బ్యాంకు లోపల ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదని బ్యాంకు మేనేజర్, సిఐ జగదీష్ ఎలాంటి అపోహలు నమ్మవద్దని పేర్కొన్నారు. ఏమీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# సమాజంలో అశాస్త్రీయ భావనల్ని తొలగించాలి

● శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక కృషిద ● 5వ జిల్లా మహాసభలో జెవివి రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు ● నూతన జిల్లా కమిటీ ఎన్నిక ● జిల్లా అధ్యక్షులుగా వి. మోహన్, ప్రధాన కార్యదర్శిగా కె.రామారావు, ● కోశాధికారిగా టి.శివన్నారాయణ




**ఖమ్మం, ఆగష్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** సమాజంలో పేరుకుపోయిన అశాస్త్రీయ భావనల్ని తొలగించేందుకు, శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తోందని ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరావు, కోశాధికారి ఆర్.వరప్రసాద్ పేర్కొన్నారు. ఖమ్మంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కాలేజీలో టి.శివన్నారాయణ, వి.సునంద, ఆర్.శ్రీరాములు అధ్యక్షతన ఆదివారం జరిగిన జిల్లా 5వ మహాసభలో వారు మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలన్నారు. నేటి సమాజంలో అశాస్త్రీయ భావనలు పెరిగిపోతున్న నేపథ్యంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచేందుకు జెవివి కృషి చేస్తోందన్నారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా ప్రతి ఏటా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు పెట్రేగిన సమయంలో జెవివి కార్యకర్తలు ఆయా సందర్భాల్లో వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో జెవివి జిల్లా కమిటీ విస్తృత కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయువున్నారు. ఈ సభలో రాష్ట్ర బాధ్యులు అలవాల నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మల్లెంపాటి వీరభద్రరరావు తదితరులు మాట్లాడుతూ... రాబోయే కాలంలో జిల్లాలో చేపట్టబోయే కార్యకలాపాలపై జిల్లా కమిటీకి దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రామారావు ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికను ప్రతినిధులు ఆమోదించారు. మహాసభలో విద్యపై, పర్యావరణ పరిరక్షణపై తీర్మానాలు ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించారు. అనంతరం ప్రతినిధులు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.మోహన్, కె.రామారావుజెవివి 5వ జిల్లా మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా వి.మోహన్, ప్రధాన కార్యదర్శి కె.రామారావు, కోశాధికారిగా టి.శివన్నారాయణ ఎన్నికయ్యారు. జిల్లా గౌరవ్యాధ్యక్షులుగా మల్లెంపాటి వీరభద్రరావు, వంజాకుల లక్ష్మీనారాయణ, ఎం.సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా తాతా రాఘవయ్య, వి.సునంద, నారాయణ, కోమటి లింగమూర్తి, ఎస్వి రవ్నేష్, పి.రామకృష్ణ, జిల్లా కార్యదర్శులుగా సిహెచ్ భాస్కర్‌రెడ్డి, కె.వెంకటేష్, డాన్‌బాస్కో, బి.ప్రవీణ్, రాజయ్య, వి.సుజాత ఎన్నికయ్యారు. సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్‌గా ఏ.నాగేంద్రం, విద్య సభ్ కమిటీకి ఇ.వెంకటేశ్వర్లు, ఆరోగ్య కమిటీకి డాక్టర్ సి.భారవి, సమత కమిటీకి కె.రాములమ్మ, కల్చరల్‌కు పి.సీతారామారావుకు, చెకుముకికి ఎల్వి రెడ్డి, మీడియా కమిటీకి నామా పురుషోత్తం, లీగల్‌కు ఎస్‌విఆర్ పురుషోత్తవురావు కన్వీనర్లుగా ఎన్నికయ్యారు.

# ప్రెస్‌క్లబ్ ఏర్పాటు కోసం సన్నాహ సమావేశం..

**సుల్తానాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ వైశ్య భవనంలో ప్రెస్ క్లబ్ సన్నాహ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సభ్యత నమోదుకు సభ్యత అడ్ హాక్ కమిటీ కన్వీనర్ గా పెగడ చందు, కో కన్వీనర్లుగా బోయిని వినోద్, మంద శ్రీనివాస్ వ్యవహరించనున్నారని తెలిపారు. ఈనెల 28 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు సేకరణ చేసుకునే అవకాశాన్ని,మెజార్టీ సభ్యులు తీర్మానంను చేసి ఆమోదం తెలిపారు. వివిధ దిన పత్రికలలో పనిచేస్తున్న ప్రతి పాత్రికేయ సభ్యులు దరఖాస్తులను ఆడ్ హాక్ కమిటీ కన్వీనర్లకు అందివ్వాలని, శుక్రవారం ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి సభ్యుని వివరాలను సీనియర్ జర్నలిస్టులు పరిశీలన చేసి ఆమోదం తెలిపిన తర్వాత లిస్టును ప్రిపేర్ చేసి ఎన్నికల అధికారికి అందజేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్డగుంట రాజేందర్,భైరవని రవీందర్ గౌడ్, పెడడా మధు,మంద నాగార్జున, సుంక మహేష్, బుర్ర ఓంకార్ గౌడ్, దాసోహం గోపికృష్ణ, చొప్పరి సుమన్, బొల్లి సత్యనారాయణ,టి.సరళ- సంజయ్, బాలరాజ్ తదితరులు పాత్రికేయులు పాల్గొన్నారు.





# సిరిసిల్ల జాబ్ మేళలో 800 మందికి కొలువులు...

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెగా జాబ్ మేళాకు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి దాదాపు 3000 మంది యువతీ యువకులు తరలివచ్చారు ఉద్యోగుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.మొత్తం 1500 మంది ప్రాథమిక పరీక్షలకు ఎంపికయ్యారు. ఫైనల్ పరీక్ష, ఇంటర్వ్యూల అనంతరం దాదాపు 48 కంపెనీలు అన్నీ కలిసి 800 మందికి ఎంపిక చేయగా,జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్, కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు పంపిణీ చేసి,వారిని అభినందించారు.అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరింత రాణించాలని ఆకాంక్షించారు.

# బొజ్జ తారకం 8వ వర్ధంతి మహాసభలను జయప్రదం చేయాలి




**హసన్‌పర్తి, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల అమర ధామంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జా తారకం తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆర్.పి.ఐ.బి రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ హాజరై మాట్లాడుతూ వచ్చేనెల సెప్టెంబర్ 16 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రజా హక్కుల నేత ఉద్యమ కారుడు హైకోర్టు సీనియర్ న్యాయవాది అమరుడైన బొజ్జ తారకం 8 వ వర్ధంతి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ముద్రించిన కరపత్రికల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా బొజ్జా తారకం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రవి పీసరి రజిత జిల్లా కార్యదర్శి తరాల శంకర్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎండి షాహిదా బేగం దుడ్డే శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.ద

# అడ్డు అదుపు లేకుండా ఇసుక రవాణా

- ఎవరికి పర్మిషన్ ఇవ్వలేదన్న తహసిల్దార్



**చిట్యాల, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు ఇసుక రవాణా జోరుగా సాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు జిల్లా స్థాయి అధికారులు ఆక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని చెప్పిన కూడా వినకుండా మండల స్థాయి అధికారులు వైఫల్యం చెందుతున్నారు ప్రతిరోజు చిట్యాల పోలీస్ అధికారులు ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు మండల కేంద్రం నుండి పట్టపగలే అక్రమంగా ట్రాక్టర్లో ఇసుక తరలించడంపై చిట్యాల మండల తహసిల్దార్ ను విచారించగా ఎవరికి ఎలాంటి అనుమతులు ఇవ్వడం లేదని తెలిపారు.

# పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, పులి రజనీకాంత్

**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** బోనాల ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం మచిలీ బజార్ పోచమ్మ తల్లిని దర్శించుకుని, ముక్కులు చెల్లించిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, పులి రజనీకాంత్, ఈ సందర్భంగా పోచమ్మ తల్లి అందరికీ శుభాలు కలిగించాలని, ఆ తల్లి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్ బంటి, సుశీల్ భరత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**● ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ 1981-84 బి.ఎ(ఎహెచ్ఈపి) బ్యాచ్ ఆత్మీయ విందు**



**ఖమ్మం, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాల 1981-84 బి.ఎ(హెచ్ఈపి) గ్రూప్ కు చెందిన పూర్వ విద్యార్థులు 40 సంవత్సరాల తర్వాత వారి కలయిక ఆటపాటలతో, ఆత్మీయ విందుతో ఆదివారం ఖమ్మంలోని సూర్యతేజ రెస్టారెంట్ వేదికగా కొనసాగింది. ఈ ఆత్మీయ సమ్మేళనానికి జి.హరినాథ్, జమీల్ ఖాన్, రౌతు రవి, షేక్ బాబు, కలిసెట్టి నరసయ్య, శ్రీహరి, సుదర్శన్ లు బాధ్యులుగా వ్యవహరించి అందరినీ క్రోడీకరించి ఒక దగ్గరకు చేర్చటం ఎంతో ఆనందదాయకమన్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో కలవాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఇంట ఫంక్షన్ కార్యక్రమాలను పంచుకోవాలని కోరారు. 'ఐ' డొనేషన్, 'బాడీ' డొనేషన్ లాంటి సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని అందరూ అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సుమారు 40 మంది పూర్వ విద్యార్థులు పాల్గొనటం గమనార్హం.

## సమాజం - సంస్కృతి పరిణామక్రమం: పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్‌లి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆధ్వర్యంలో ప్రముఖ విజ్ఞాన వేత్త కర్రె మల్లేశం అధ్యక్షతన సమాజం – సంస్కృతి పరిణామక్రమం అనే అంశం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఈసీఐఎల్ లయన్స్ క్లబ్ హాల్‌లో జరిగినది, ఈ కార్యక్రమనికి విజ్ఞానదర్శిని వ్యవస్థాపకులు అధ్యక్షులు టి.రమేష్ హాజరై ఉపన్యాసించారు,నేటి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ, పి.బి చారి సభ్యుల సాయి సుధీర్ కాలేజ్ ఎన్సిసి క్యాడర్, దర్శకుడు ఏపూరి గిరీష్, సీనియర్ నటులు బెంగుళూరు ప్రసాద్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం పాల్గొన్నారు.

## గండుగుల పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన జారే



**గండుగులపల్లి, ఆగస్ట్ 25, (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం గండుగులపల్లి ఎమ్మెల్యే , జారే ఆదినారాయణ క్యాంపు కార్యాలయంలో,ఆదివారం జారె ఆదినారాయణ. నిర్వహించిన ప్రజాపాలనకు అశ్వారావుపేట నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి పలు అభివృద్ధి, వ్యక్తిగత, అనారోగ్య సమస్యల మీద వచ్చిన ప్రజలందరి సమస్యలు వింటూ, దరఖాస్తులు స్వీకరించి తప్పకుండా ఉన్నతాదికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు, అలాగే అనారోగ్యం తో ఇబ్బంది పడుతున్న పేసెంట్లను పరామర్శించి,పూర్తి వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం చేపించడానికి సహకరిస్తానని వారికి భరోసానిచ్చారు.

# ఇంటిస్థలం ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**● అనుమతి లేకుండా నాలుగు అంతస్తుల అక్రమ నిర్మాణం**

**● విలేకరుల సమావేశంలో బాధితుడు చల్లా మణి**



**ఖమ్మం, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** భార్యకు వారసత్వంగా ఇచ్చిన ఇంటి స్థలమును రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ అక్రమంగా ఆక్రమించుకుని నాలుగు అంతస్తుల బిల్డింగు కడుతున్న పసుమర్తి శ్రీనివాస్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చల్లా మణి విలేకరుల ముందు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చల్లా మణి మాట్లాడుతూ... ఖమ్మం నగరంలో ఇంటి నెంబర్ 10-2-5 లో గల సుమారు 200 గజాల ఇంటి స్థలాన్ని మామ జన్ను మహంతి స్వామిరావు మరణించక ముందు తన భార్య స్వప్నకు వారసత్వంగా ఇచ్చిన స్థలాన్ని జన్ను మహంతి వెంకటేశ్వరమ్మ, జయంత్, సూర్యనారాయణ, పసుమర్తి శ్రీనివాస్ లు కలిసి అక్రమ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, కేసు నమోదైనా అట్టి స్థలంలో నాలుగు అంతస్తుల బిల్డింగ్ కడుతూనే ఉన్నారని ఆరోపించాడు. జిల్లా అధికారులే తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## గనుల సమీపంలో బెల్ట్ షాపులు బంద్ చేయించండి

**● ఏరియా ఎస్ ఓటుజి ఎండి. శ్యాంసుందర్‌కి వినతిపత్రం అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు**



**మణుగూరు, ఆగస్టు 25,(పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు గనుల సమీపంలో బెల్ట్ షాపులు కార్మికులను రా రమ్మని ఆకర్షిస్తున్నాయని తద్వారా ప్రమాదాలకు కారణం అవుతున్నాయని తక్షణమే బెల్ట్ షాపులు బంద్ చేయించాలని కోరుతూ సామాజిక సేవకులు కర్నే బాబురావు సింగరేణి మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి. శ్యాంసుందర్ కి వినతిపత్రం అందజేసినట్లు బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా మైన్స్ కు దగ్గర్లో వైన్స్ అనగా అనేక బెల్ట్ షాపులు ఏర్పాటు చేశారు. మూడు పుల్లులు ఆరు పుల్లులు గా వర్ధిల్లుతున్నాయని అట్టి బెల్ట్ షాపులకు ఎలాంటి అనుమతులు లేవని సమాచార హక్కు చట్టం ద్వారా తను అడిగిన జవాబుగా ఎక్సైజ్ విభాగం అధికారులు రాతపూర్వకంగా తెలిపారన్నారు. ఇది ఇలా ఉండగా ఈ బెల్ట్ షాపులు గనులకు దగ్గరలో ఉండటంతో పలురు కార్మికులు మద్యానికి బానిసలు అవుతున్నారు. మరి కొంతమంది ప్రమాదాలకు కూడా గురికావడం లేదా కారణం అవుతున్నారు. అందుకు ఇటీవల సంచలనం సృష్టించిన కూనవరం లో ఆటోను ఢీకొన్న ప్రమాదంలో పలువురు తీవ్ర గాయాలు కావటం మరియు రెండు రోజుల క్రితం కూనవరం గేటు వద్ద వోల్వో డ్రైవర్ ను కారు ఢీకొన్న సంఘటనలో సెక్యూరిటీ గార్డ్ మద్యం మత్తులో డ్రైవింగ్ చేయటం లాంటి సంఘటనలో దేహశుద్ధి ,"మద్యం మత్తులో సింగరేణి కార్మికులు ప్రమాదాలు"కొంతమంది చేస్తున్న ఇలాంటి సంఘటనల మూలంగా సింగరేణి ఉద్యోగులందరికీ చెడ్డ పేరు వస్తున్నదని దయచేసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మద్యానికి బానిసలైన కార్మికులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ప్రమాదాలకు కారణం అవుతున్న మల్లారం గేటు వద్ద నుండి సింగరేణి మెయిన్ చెక్ పోస్ట్ వరకు అనధికారికంగా నడుస్తున్న బెల్ట్ షాపులను బంద్ పెట్టే విధంగా ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు కర్నె బాబురావు. తెలిపారు. స్థానిక అధికారులు స్పందించకపోతే జిల్లా కలెక్టర్. కు ఫిర్యాదు చేయనున్నట్లు బాబురావు తెలిపారు.ఎస్ ఓ టు జి ఎం కూడా సానుకూలంగా స్పందించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సుల్తానాబాద్‌లో మినీ స్టేడియం అభివృద్ధికై కృషి : పెద్దపల్లి ఎమ్మెల్యే

**సుల్తానాబాద్: 25 ఆగస్టు:(పిసిడబ్ల్యూ న్యూస్):** క్రీడలకు పుట్టినిల్లు సుల్తానాబాద్ క్రీడారంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడా రంగానికి పెద్ద పీట వేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుల్తానాబాద్ పట్టణంలోని మార్కండేయ కాలనీ లో గల మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా ఖో ఖో శిబిరాన్ని ఈరోజు న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సందర్శించారు. ఈ సందర్భంగాక్రీడాకారులకు టీ షర్టులు, క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విజయ రమణారావు ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మూడు, నాలుగు దశాబ్దాలుగా సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లుగా విరజిల్లుతోందని అన్నారు. ఎంతోమంది క్రీడాకారులు జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదిగి సుల్తానాబాద్ పేరును దశ దిశల ఖ్యాతి ని పెంచారని గుర్తు చేశారు.ఇదే పరంపర కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. మినీ స్టేడియం ఫంక్షనింగ్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు చెప్పారు. స్టేడియం అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని, తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.3 లక్షల వరకు నిధులు కేటాయించడం జరుగుతుందని క్రీడాకారుల హర్ష ధ్వనుల మధ్య ఆయన ప్రకటించారు. స్వయంగా ఫుట్బాల్ క్రీడాకారుడు అయిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో క్రీడారంగం అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఆసియా, కామన్వెల్ గేమ్స్ లో తెలంగాణ సత్తా చాటేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం క్రీడారంగాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు.క్రీడాకారులు గ్రామీణ క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు.అలాగే క్రీడాకారులకు ఖోఖో క్రీడ నేర్పుతున్న ఖోఖో నేషనల్ ప్లేయర్ గెల్లు మధుకర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ సురేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రవీందర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఖో ఖో ఆటను తిలకించి క్రీడాకారులను, చిన్నారులను అభినందించారు.



# సురకంటి జంగారెడ్డి జ్ఞాపకార్థం కమ్యూనిటీ హాల్ నిర్మాణం

**● సాయి ప్రసన్న ఎన్ క్లేవ్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు సూరకంటి శ్రీకాంత్ రెడ్డి తన తండ్రి సూరకంటి జంగారెడ్డి జ్ఞాపకార్థం మున్సిపల్ పరిధిలోని సాయి ప్రసన్న ఎన్ క్లేవ్ కాలనీలో కాలనీ వాసుల ప్రయోజనార్థం కమ్యూనిటీ హాల్ ను నిర్మించారు.ఈ కమ్యూనిటీ హాల్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు,టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు.కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన నాయకులు కాలనీ వాసుల కోసం ఇటువంటి మంచి పని చేసిన శ్రీకాంత్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పా రామా రావు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి గోగుల సరిత వెంకటేష్,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్ రెడ్డి,మహిళా,యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి,మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వరగంటి వెంకటేష్,ఈగ శ్వేత,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గాన్ని కనీస వేతనం చట్టం అమలు చెయ్యాలి

**● మోడీ - రేవంత్ సర్కార్ బడ్జెట్ లో కార్మికులకు మొండి చెయ్యి చూపారు**

**● నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక లోకం గళంఎత్తాలి**

**● ప్రభుత్వరంగ సంస్థలను బిజెపి కుట్రల నుండి కాపాడుకుందాం ● 8 గంటల పని హక్కు సాధించింది ఏఐటీయూసీనేఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ● ఘనంగా ఏఐటీయూసీ దమ్మపేట మండలం 3వ మహాసభ**





**దమ్మపేట,ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట దమ్మపేటలో,కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏఐటీయూసీ 3వ మహాసభ నిర్వహించారు. కొట్లాడి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చాలని కుట్రను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తుంది అని, ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మి ఆదా నీ అంబానీలకు అప్పజెప్పేందుకు తీవ్ర కృషి చేస్తుందని విమర్శించారు. కేంద్రం. రాష్ట్ర ప్రభుత్వం లు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో కార్మికులు కు నిదులు కేటాంపులు జరుపలేదు అని, సంఘటిత,రంగం లో రాష్టం లో 2 కోట్ల మంది కార్మికులు కు ఎలాంటి ప్రయోజనము లేకుండా చేసారు. అని కనీస వేతనం అందటం లేదు అని ఆవేదన ఎక్తం చేశారు.అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక జీవులకు ఏఐటీయూసీ దిక్సూచి వంటిదని, కార్మికులకు ఏ కష్టం వచ్చినా బాసటగా నిలిచే సంఘం ఏఐటీయూసీ అని, కార్మికులు, ఉద్యోగుల హక్కులు, సౌకర్యాలకు స్వాతంత్రానికి పూర్వం నుంచే పోరాడుతోందని, 8 గంటల పనివిధానం, సంక్షేమ చట్టాలను సాధించి పెటింది ఏఐటీయూసీనేనని అన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న చట్టాలని ప్రస్తుత మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుంట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిలో ఏఐటీయూసీ. నాయకత్వంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కంచర్ల జమలయ్య. బి కే ఎం యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం , ఏ ఎల్ టి యు సి జిల్లా కార్యదర్శి . వి మల్లికార్జన్ . ఎండి యూసుఫ్ ,మాట్లాడుతూలి కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారంలోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. నేటి పాలకులు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతోపాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో.ఏఐటియుసి మండల కార్యదర్శి. బెజవాడ రాము.సిపిఐ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ. మండల సహాయ కార్యదర్శులు. బత్తుల సాయి. యార్లగడ్డ మణికంఠ. శ్రీమన్నారాయణ. లక్ష్మీనారాయణ. బసవయ్య. ప్రభాకర్. చెన్నారావు. ఉదయ్. సహదేవుడు. కోగలంపాటి వెంకటేశ్వరరావు. కోటి. ఎస్ కే జాన్బీ నక్క నాగమణి. కృష్ణవేణి. విజయలక్ష్మి. గ్రామ దీపికలు. అంగన్వాడి వర్కర్స్. సెకండ్ ఏఎన్ఎంలు. ఆటో కార్మికులు. పెయింటర్స్. తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ స్టేట్ లెవల్ పోటీలు



**కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని రెవెన్యూ గార్డెన్ లో కుంగ్ ఫు కరాటే ఛాంపియన్ షిప్ స్టేట్ లెవల్ పోటీలు ప్రారంభమయ్యాయి, ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పోటీలు ప్రారంభించి చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మవిశ్వాసానికి, దృఢచిత్తానికి, మనోబలానికి కరాటే ఎంతో ఉపకరిస్తుందనీ కరాటే క్రీడాంశానికి ఒలింపిక్ గేమ్స్ గుర్తింపు లభించిన నేపథ్యంలో క్రీడాకారులు చిత్తశుద్ధి, క్రమశిక్షణతో సాధన చేసి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# చిట్యాలలో అతి త్వరలో పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



**చిట్యాల, ఆగస్టు 25 (పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపా లపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు అవుతున్నాయని వ్యాపారస్తులు చెప్తున్నారు చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులతో చర్చించి ఏర్పాటు చేస్తున్నారు దీంతో పోలీసుల సేవలపై మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ లాగే జమ్మికుంటలో కూడా హైడ్రా లాగ ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చెయ్యాలి

● మహిళా కాంగ్రెస్ పి.రేణుకా గౌడ్



**హుజూరాబాద్, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** హైడా లాగా. హుజూరాబాద్ నియోజకవర్గం. జమ్మికుంట పట్టణంలో కూడా ఏర్పాటుకు ముఖ్యమంత్రి, మంత్రుల దృష్టికి తీసుకపోతాం.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల సహకారంతో పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు భూముల పరిరక్షణకు మా వంతు కృషి చేస్తామని జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో గత బి.ఆర్.ఎస్, పాలనలో కోట్లాది రూపాయల ప్రభుత్వ పేదల భూములు యదేచ్చగా కబ్జాకు గురయ్యాయని తెలుపుతున్నాము హైదరాబాదులో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రా లాగా జమ్మికుంట పట్టణంలో ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులను కోరుతాం. జమ్మికుంట కు సంబంధించిన చెరువులు కుంటలు కబ్జా అయ్యాయని భూకబ్జాదారులు ఇండ్లు అక్రమ కట్టడాల నిర్మాణదారులు ఇందుకు సహకరించిన ప్రజా ప్రతినిధుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేలా చేస్తామని తెలుపుతున్నాము ఇలాంటి దుర్మార్గపు ఆలోచన చేస్తే ఆట కట్టిస్తామని హెచ్చరిస్తున్నాము... ఈనాడు ప్రభుత్వ ఆదేశాలతో కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి పేదల పాలిట నిజాయితీగా పని చేస్తే ప్రజల మన్ననలు పొందుతూ పేదలకు న్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని పూదరి రేణుక శివకుమార్ గౌడ్ అన్నారు.. తద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు మా వంతు కృషి చేస్తామని హైడ్రాలాగా జమ్మికుంట పట్టణంలో కూడా వ్యవస్థను వివిధ శాఖల అధికారులతో పాటు పోలీస్ అధికారులతో కలిసి ఒక అథారిటీని ఏర్పాటు చేసేలా చేస్తామని ప్రభుత్వ భూములు కబ్జా చేయాలంటే అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టేలా చేస్తామని పేదల భూములను లాక్కున్న వారిపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని తెలుపుతున్నాము.

# చెట్ల నరికివేతపై విద్యుత్ సిబ్బందికి హరీశ్‌రావు మందలింపు..!

**సిద్దిపేట జిల్లా,ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మెదక్ రోడ్డులో రోడ్డు వెంట ఉన్న చెట్లను అకారణంగా నరికివేస్తున్న విద్యుత్ సిబ్బందిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మందలించారు. అటుగా వెళ్తున్న హరీశ్‌రావుకు చెట్లను నరికివేస్తుండడాన్ని గమనించారు. దాంతో సిబ్బంది వద్దకు వెళ్లి చెట్లను ఎందుకు నరికివేస్తున్నారని ప్రశ్నించారు. కరెంట్ తీగలకు చెట్లు అడ్డంగా ఉన్నాయని చెప్పారు. దాంతో ఆయన స్పందిస్తూ.. వైర్లకు అడ్డంగా ఉన్నాయని చెట్లను పూర్తిగా నరికివేయడం సరికాదని.. లైన్లకు అడ్డం వచ్చిన కొమ్మలను మాత్రమే తొలగించాలన్నారు. పూర్తిగా చెట్లను నరికివేస్తూ పర్యావరణానికి ఎందుకు నష్టం చేస్తున్నారంటూ మందలించారు. 20 ఏళ్లుగా సిద్దిపేటలో మొక్కలను పిల్లల్లా కాపాడుకుంటూ వచ్చామని.. ఇక్కడి ప్రజలకు చెట్లతో ఉండే అనుబంధాన్ని తొలగిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి ముందు చూపులేకుండా, పర్యవేక్షణ లేకుండా గుడ్డిగా కార్మికులను పెట్టి చెట్లను తొలగించడం అధికారుల నిర్లక్ష్యమని అన్నారు. చెట్లను తొలగించడం సులువైన పని కానీ.. వాటిని పెంచడానికి సిద్దిపేట ప్రజలకు 20 సంవత్సరాలు పట్టిందని వాటిని ఎంతో ప్రేమగా పెంచామని అన్నారు. పర్యావరణానికి ఎంతో ఉపయోగపడే చెట్లను విచక్షణార హితంగా తొలగించడం దుర్మార్గమని, తొలగించాలని ఆదేశిం చిన అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ధర్మారెడ్డిపై సవాల్ విసిరిన పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూరు, ఆగష్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** తనపై ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చర్చకు సిద్ధమా అని ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు..ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరు మండల కేంద్రంలో పీఏసిఎస్ లో అక్రమాలు జరిగాయని మండలంలోని భారాస నాయకులు చెప్పిన తప్పుడు సమాచారంతో తనను సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే ఆరోపించడం తగదని ఆయన అన్నారు. తనపై ఆరోపనలపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.మీడియా సమక్షంలో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇండ్లు కట్టిస్తానని మోసం చేసి ఇప్పుడు బిల్లులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు.రైతులతో కావాలని తనపై తప్పుడు ఆరోపణలు చేసిన భారాస నాయకులకు ఆత్మకూరు మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు...రైతుల సంక్షేమం కోసమే తాను పనిచేస్తున్నాని,తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని బి ఆర్ ఎస్ నాయకులు జర జాగ్రత్త ఆలోచించి తెలుసుకొని మాట్లాడాలని ఆయన మండిపడ్డారు.

# కామారెడ్డి డిక్లరేషన్‌ను పక్కాగా అమలు చేయాలి...

● బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్..



**సుల్తానాబాద్, ఆగస్టు 25:(పిసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ఎన్నికల్లో భాగంగా ప్రకటించిన డిక్లరేషన్ను పక్కాగా అమలు చేయాలని పెద్దపెల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో భాగంగా మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటి వారంలో బీసీల కుల గణన చేపట్టాలని 22 శాతం ఉన్నబీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.త్వరలోనే పెద్దపల్లి జిల్లాలో ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నబీసీ నాయకులతోపాటుప్రతి బీసీ బిడ్డ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన మనోజ్ గౌడ్ ను పలువురు బీసీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య..

● ఉత్సవాలకు హాజరైన ఎంపీ కడియం కావ్య గిరిజనులతో కలిసి ఆడిపాడారు

● గిరిజన సంప్రదాయ వస్త్రాన్ని తలపై ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు



**హనుమకొండ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలకు తీజ్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ గిరిజన భవన్ లో నిర్వహించిన తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీ డా. కడియం కావ్య మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. శ్రావణ మాసంలో 9 రోజుల పాటు గిరిజన యువతులు తమ సంప్రదాయక పద్ధతుల్లో కుటుంబాలు, ఆవాసాలు సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తారని తెలిపారు. చివరి రోజున గోధుమ గడ్డి మొలకలు అందుకు ప్రతీకగా భావించి ఉత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. భిన్నత్వాలకు ఆలవాలమైన భారతదేశంలో ప్రతి ఒక్కరూ వారి పద్ధతుల్లో సర్వమానవాళి శ్రేయస్సు, పర్యావరణహితం కోసం ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. బంజారాల ఆత్మగౌరవం కోసం విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, గిరిజనులంతా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగి సుస్థిరం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బంజారాలు మాట్లాడే గోరోబోలీ' భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడానికి కృషి చేస్తానన్నారు. హనుమకొండ లోని గిరిజన భవన్ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమీటీ సభ్యులు వి.ఎన్ నాయక్, వినోద్ లోక్ నాయక్, సజ్జన్ నాయక్, మదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బెడ బుడగ జంగాల కుల సంఘ అధ్యక్షుడు రాజేశంను సన్మానించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు, ఆగస్టు 25(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం గోపాల్రావుపేట బెడబుడ్గ జంగాల కుల సంఘ ఎన్నికలలో అధ్యక్షునిగా ఎన్నికైన టేకు రాజేశంను గంగాధర క్యాంప్ కార్యాలయంలో సన్మానించిన చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాంరెడ్డి ,మహేందర్,రాజారాం, తిరుపతి , అంజయ్య,శ్రీనివాస్, కళ్యాణ్, తిరుపతి ,వెంకటేష్, కనుకయ్య,రాజశేఖర్, అంజయ్య,రాజు ,అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# బిపి మండల్ జయంతిని పురస్కరించుకొని మహనీయుల జాతర మనువాదానికి పాతర

● ఇకనైనా మేలుకుందాం... మనల మనమే ఏలుకుందాం



**జవహర్ నగర్ ప్రతినిధి, ఆగస్టు 25 (పిసిడబ్ల్యూ న్యూస్):** రవీంద్ర భారత్ లో ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ అధ్యక్షత బీపీ మండల్ ఫోటోకు పూలదండ ఏసి, సభను ప్రారంభించి, ప్రధమ ఉపన్యాసంలో బీపీ మండల గురించి సబికులను ఉద్దేశించి మాట్లాడుతూ...బిపి మండల్ బీహార్‌లోని మాధేపురా జిల్లాలో సంపన్న (యాదవ్) కుటుంబంలో జన్మించాడు .మానవ పరిణామ వికాస క్రమంలో మలుపులు ఎన్నో. మైలు రాళ్లు మరెన్నో అనుభవాలు ఎన్నో ఆ అధ్యాయాలు ఎన్నెన్నో, అనుభవాల సారం, ఆలోచనల ఫలితం వెరసి ఈ జ్ఞాన సముదాయం. బుద్ధిజీవులు ఆదినుంచీ అధిపత్యాన్ని అసలే సహించలేదు. ప్రశ్నిస్తూనే ఉన్నరు. ప్రతిఘటిస్తూనే ఉన్నరు. ఎదిరించకపోతే, బెదిరించే వాళ్లదే రాజ్యం అని గ్రహించిండ్లు. అడుగడుగునా నిలదీసిండ్లు. నిరసించిండ్లు. తమ ప్రాణాలను తృణ ప్రణాయంగా ఎలచిండ్లు. ఎదిరించిండ్లు. చావుకు సాహసం నేర్పిండ్లు. ఆ త్యాగాల సాలు ఈనాటికీ కొనసాగుతాంది. అనాదిగా ఆధిపత్యంతో పాటే తిరుగుబాటు మొదలయింది. అన్యాయం ఏ రూపంలో ఉన్నా ప్రశ్నించుడు పరిపాటైంది. ప్రజల పక్షాన నిలబడి ప్రభువులను నిలదీసిన మహనీయులు ఎందరో. ప్రాణ త్యాగానికి వెనకాడకుండా నిగ్గదీసిన ధీరులు ఎందరో. ఎప్పటికప్పుడు దుర్నీతిని నిలదీసిండ్లు, దుర్మార్గాలను ఎండగట్టిండ్లు, సమసమాజ స్థాపనకు కృషి చేసిండ్లు. మానవీయ విలువల పరిరక్షణ కోసం మార్గదర్శులు అయిండ్లు, మన భారత దేశంలో లోకాయుతులు, చార్వాకులు, బుద్ధుడు మొదలు బుద్ధిజీవులు ఎందరో ప్రత్యామ్నాయం కోసం పాటు పడుతూనే ఉన్నరు. ఆధునిక సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, షేక్ ఫాతిమా, ఛత్రపతి శివాజీ, ఛత్రపతి సాహు మహారాజు, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను అక్షరాల కానీరాం ఆచరించి నిరూపించిండు. తెలంగాణల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, పండుగ సాయన్న ముదిరాజ్,దొడ్డి కొమురయ్య యాదవ్, జాటోత్ థాను నాయక్, బిండి యాదగిరి, సుద్దాల హనుమంతు, కొమురం భీమ్, చాకలి ఐలమ్మ, సంగం లక్ష్మి బాయి, కొండా లక్ష్మణ్ బాపూజీ, సదాలక్ష్మి, జెల్లి లలిత యాదవ్, మారోజు వీరన్న, శ్రీకాంతచారి, ప్రొఫెసర్ జయ శంకర్, ప్రజా వాగ్గేయకారుడు గద్దర్ వరకు ప్రజల పక్షాన నిలబడ్డ మహనీయులకు వందనాలు. ఆ మహనీయుల స్ఫూర్తితో ఉద్యమిద్దాం. మన హక్కులు సాధించుకుందాం. అవకాశాలను అందిపుచ్చుకుందాం. అధికారాన్ని కైవసం చేసుకుందాం. ఇకపై ఓట్లు మనయే సీట్లు మనయే అని నినదిద్దాం. మన ఓట్లు మనమే వేసుకొని నిరూపిద్దాం. రాజ్యాధికారం కోసం సంఘటిత శక్తిగా ముందుకు సాగుదాం. కర్తవ్యోనుము ఖులవుదాం. కదం కదం కలుపుదాం. కదనాన దుంకుదాం. మహనీయుల కలలు నిజం చేసుకుందాం. కడపటి విజయం మనదేనని నిరూపిద్దాం. త్యాగాలు మనయే. ఇకపై భోగాలు మనయే సమన్యాయమే సామాజిక న్యాయం. మహనీయులను స్మరించుకుంటూ మాట్లాడినారు.వక్తలు బండ ప్రకాష్ ఎం.ఎల్.సి కౌసిల్ చైర్ మెన్,ప్రొఫెసర్ మండల్ సూరజ్ (బిపి మండల్ మనువడు),ప్రొఫెసర్ అన్వరా?న్,దొంతూ లక్ష్మీనారాయణ ,కదేర కృష్ణ, డీ ఎస్ పి పార్టీ యవస్తాపకులు విశారాధన్,రేంజర్ల రాజేష్,తెలంగా జె ఏ సి వస్థాపకులు కొలజనార్ధన్,కర్రే మల్లేశ్ పూలే అధ్యాయణ వేదిక,ప్రసాద్ బాబు, రత్నమాల, డాక్టర్ ప్రతిభ లక్ష్మి ,రోజా నేత,మకపోతులు నరెంధర్,కిరణ్, డాక్టర్ పసునూరి రవీందర్, తదితరులు పాల్గొని మహనీయుల జాతరను విజయవంతం చేసినారు. బహుజన కళాకారులు ఆట పాటలతో సభికులను ఉత్తేజపరిచినారు.

# దేవాపూర్ కర్మాగారం గేటు నుండి కాలనీ వరకు హైదరాబాద్ బస్సుకు అనుమతి ఇవ్వండి

● మంచిర్యాల్ డిపో మేనేజర్‌ను వేడుకుంటున్న కాలనీ వాసులు

**కాసిపేట మండల ప్రతినిధి, ఆగస్టు 25 (పీసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం కాలనీ నుండి హైదరాబాద్ కు వెళ్లే టి జి ఎస్ ఆర్ టి సి మంచిర్యాల డిపో సూపర్ లగ్జరీబస్సుకు ఎంతో చరిత్ర, ప్రాధాన్యత నెలకొని ఉన్నది. ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ప్రారంభంలోనే కర్మాగారం నిర్మాణం కొరకు అనేకమంది కార్మికులు,ఉద్యోగులు దేవాపూర్ నుండి హైదరాబాద్ వెళ్లేవారు. వారి సౌకర్యార్థం 1983 సంవత్సరంలో ఆసిఫాబాద్ డిపోబస్సు వయా దేవాపూర్ మార్గం నుండి హైదరాబాదుకు బస్సును ఏర్పాటు చేశారు. ఒక సంవత్సరం పాటు ఆ బస్సు అలానే కొనసాగింది. ఈ రూటు మంచిర్యాల డిపో కింద వస్తుందని ఆసిఫాబాద్ నుండి నడిచే హైదరాబాద్ బస్సును అప్పటి అధికారులు రద్దు చేశారు. మంచిర్యాల డిపో చెందిన బస్సులు కూడా రెండు సంవత్సరాల వరకు ఎలాంటి బస్సు హైదరాబాద్ కు ఏర్పాటు చేయలేదు. 2002లో దేవాపూర్ నుండి హైదరాబాద్ కు బస్సు సర్వీసులు నడిపించాలని పలుమార్లు అప్పటి ఆంధ్రప్రభ కాసిపేట మండలంపాత్రికేయుడు టి యు ఎం స్వామి కొన్ని నెలల వరకు మంచిర్యాల డిపో మేనేజర్ చుట్టూ తిరిగి ఆ సమయంలో మంచిర్యాల దేవపూర్,దేవపూర్ హైదరాబాద్ బస్సును సాధించుకున్నారు. ఒక హైదరాబాదే కాకుండా ఓరియంట్ సిమెంట్ కర్మాగారం కాలనీ నుండి నిర్మల్,గోలేటి,కరీంనగర్, రూట్ లకు కూడా బస్సులకు అనుమతించారు. రెండు సంవత్సరాలు నడిచిన అనంతరం మావోయిస్టుల కారణంగా అన్ని బస్సులను రద్దు చేశారు. తిరిగి 2006లో ఒక సంవత్సరం పాటు దేవాపూర్ కాలనీ నుండి బస్సు నడిపించాలని ఆంధ్రప్రభ పాత్రికేయుడు మనోహర్ స్వామి చేసిన కృషి ఫలించింది. 2007 సంవత్సరంలో ఓరియంట్ సిమెంట్ కర్మాగారం పర్మినెంట్ కార్మిక నాయకుడు సురేందర్ రావు హయాంలో దేవాపూర్ హైదరాబాద్ బస్సును 9:30 సమయంలో కాలనీ నుండి డిపో మేనేజర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆ బస్సు రద్దు కాకుండా ఉండేందుకు అప్పటి యాజమాన్యం రోజుకు 5 టికెట్లను డిపో అధికారులకు సమకూర్చేది. విజయవంతంగా కొనసాగుతున్న దేవాపూర్ హైదరాబాద్ బస్సు కరోనా కారణంగా కర్మాగారం గేట్ వారికి అనుమతించారు.నేటి వరకు కాలనీకి అనుమతించకపోవడంతో ఉద్యోగస్తులు కాలనీలో వారి కుటుంబ సభ్యులతో అనేక అవస్థలను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కొందరు ఉద్యోగస్తులు పి సి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టుల దృష్టికి తీసుకువచ్చారు. దేవాపూర్ బస్సును కాలనీ వరకు పొడిగించేందుకు కర్మాగారం అధికారులు కూడా సుముఖత వ్యక్తం చేశారని ఓరియంట్ సిమెంట్ కర్మాగారం కాలనీవాసులు పడుతున్న అవస్థలను చూసి పెద్ద మనుసు చేసుకొని గేటు నుండి కాలనీ వరకు బస్సునుఅనుమతించాలని మంచిర్యాల్ డిపో మేనేజర్ ను కాలనీవాసులుకోరుతున్నారు.

